ప్రజాశక్తి

శుక్రవారం 21 ఫిబ్రవరి 2025 8 పేజీలు





ప్రకాశం బాపట్ల

పకడ్బందీగా గ్రూప్-2 పరీక్షలు..

- సిఎస్‌కు వివరించిన కలెక్టర్ తమీమ్‌అన్సారియా



మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్


జిల్లాలో గ్రూప్-2, ఇంటర్మీడియట్, పదో తరగతి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్‌కు కలెక్టర్ ఏ.తమీమ్‌అన్సారియా వివరించారు. గ్రూప్-2, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల నిర్వ హణపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయా నంద్ గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రకాశం భవనం నుంచి కలెక్టర్‌తో పాటు సంయుక్త కలెక్టర్ ఆర్.గోపాలకష్ణ పాల్గొన్నారు. పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, భద్రత, తనిఖీల విషయంలో ఎంత మాత్రం నిర్లక్ష్యం వహించరాదని ఆయన స్పష్టం చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఏపిపిఎస్‌సి నిర్వహించే గ్రూప్-2 మెయిన్స్ పరీక్షలు జిల్లాలోని ఏడు సెంటర్లలో ఈ నెల 23న జరుగనున్నాయన్నారు. ఉదయం, మధ్యాహ్నం సమయాలలో జరిగే ఈ పరీక్షలలో 4,544 మంది అభ్యర్థులు హాజరు కాబోతున్నారని, ఇందుకు సంబంధించిన ఏర్పాట్లను పూర్తి చేశామన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి ఏమైనా సందేహాలు వుంటే నివత్తి చేయడం కోసం కలెక్టరేట్‌లో 8801188046 నెంబరుతో కంట్రోల్ రూము ఏర్పాటు చేశామన్నారు.

ఇంటర్ పరీక్షలకు 67 సెంటర్లు ఏర్పాటు

మార్చి ఒకటి నుంచి 20వ తేదీ వరకు జరిగే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల కోసం జిల్లాలో 67 సెంటర్లను అధికారులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు జరిగే ఈ పరీక్షలకు ప్రథమ, ద్వితీయ సంవత్సరాలకు కలిపి 42,439 మంది విద్యార్థులు హాజరుకానున్నారని పేర్కొన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు 3 సిట్టింగ్ స్క్వాడ్స్, మరో 3 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్ర కార్యాలయం నుంచి ఇద్దరు పరిశీలకులు కూడా వస్తున్నారని, పరీక్షల నిర్వహణ కోసం 24 గంటలూ పనిచేసేలా జిల్లా స్థాయిలో 08592-281275 నెంబరుతో కంట్రోల్ రూము ఏర్పాటు చేసినట్లు వివరించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో ఆర్ఐఒ ఏ.సైమన్ విక్టర్, అధికారులు పాల్గొన్నారు.

ఆక్రమణల చెరలో బకింగ్‌హామ్ కెనాల్

- జలరవాణా మార్గంగా అభివృద్ధి చేస్తే తక్కువ వ్యయంలో రవాణా
- అభివృద్ధి ప్రతిపాదనలను పక్కనపెట్టిన కేంద్రం



ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

రెండు రాష్ట్రాల మధ్య ప్రముఖ జలరవాణా మార్గంగా ఉన్న బకింగ్‌హామ్ కెనాల్ ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా కునారిల్లిపోయింది. వేలాది ఎకరాల కాలువ భూములు ఆక్రమణల చెరలో చిక్కాయి. ప్రకాశం జిల్లాలో బకింగ్‌హామ్ కెనాల్ తన రూపురేఖలను కోల్పోయింది. దీనిని జలరవాణా మార్గంగా అభివృద్ధి చేస్తే తక్కువ వ్యయంలో సరుకుల రవాణా చెయొచ్చు. పర్యాటకంగా కూడా కాలువ ఆకర్షణీయ మార్గంగా అభివృద్ధి చెందుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బకింగ్‌హామ్ కెనాల్‌ను జలరవాణా మార్గంగా అభివృద్ధి చేసే చర్యలు చేపట్టాల్సి ఉంది.

పూర్వ కాలంలో ప్రముఖ జలరవాణా మార్గంగా ఉన్న బకింగ్‌హాం కాలువ దక్షిణ భారతదేశంలో సముద్రతీరం వెంట ఉన్న అతి పెద్ద కాలువ. 420 కిలోమీటర్లు పొడవున్న ఈ కాలువ మన రాష్ట్రంలోని కృష్ణా జిల్లా నుండి తమిళనాడులోని విల్లుపురం జిల్లా వరకు విస్తరించి ఉంది. ఆంగ్లేయులు కట్టించిన ఈ కాలువ బ్రిటిషు పాలనా కాలంలో ప్రధాన జలరవాణా మార్గంగా ఉంది. బకింగ్‌హాం కాలువ బ్రిటిష్ వారి హయాంలో ఒక వెలుగు వెలిగింది. ఈ మార్గంలో రైల్వేలైన్ ఏర్పాటు చేయకముందు ఇదే ప్రధాన జలరవాణాగా ఉంది. కాకినాడ నుండి చెన్నై వరకు ఉన్న జలమార్గంలోని కాలువల్లో ఇది ఒకటి. గోదావరి జిల్లాలో కాకినాడ కాలువ, కృష్ణా జిల్లాలో ఏలూరు కాలువ, గుంటూరు జిల్లాలోని దుగ్గిరాల నుండి బాపట్ల జిల్లా పెదగంజాం వరకు కొమ్మమూరు కాలువగా దీన్ని పిలుస్తారు. పెదగంజాం నుంచి ఒంగోలు, కొత్తపట్నం మీదుగా చెన్నై వరకు ఉన్న ఈ కాలువను బకింగ్‌హాం కెనాల్‌గా పిలుస్తారు. బ్రిటీష్ వారి హయాంలో 1806లో బకింగ్ హాం కెనాల్ నిర్మాణం ప్రారంభించబడింది. 1855లో కష్ణా బ్యారేజిని నిర్మించిన తరువాత ఈ కాలువ నిర్మాణం పూర్తయింది. పంట భూములకు సాగునీటిని అందించడంతో పాటు నౌకా రవాణా మార్గంగా కూడా ఇది ఉపయోగపడింది. విజయవాడ వద్ద కష్ణా బ్యారేజి వద్ద నుంచి కుడి ప్రధాన కాలువ దుగ్గిరాల లాకుల వద్ద రెండుగా చీలుతుంది. వాటిలో ఒకటి కొమ్మమూరు కాలువ కాగా రెండవది నిజాంపట్నం కాలువ. దుగ్గిరాల లాకుల వద్ద మొదలైన కొమ్మమూరు కాలువ, సంగం జాగర్లమూడి, చేబ్రోలు, కొల్లిమర్ల, నర్సాయపాలెం, కారంచేడు, సంతరావూరుల మీదుగా పెదగంజాం వద్ద వరకు ఉంది. పెదగజాం వద్ద ఇది బకింగ్‌హాం కాలువతో కలుస్తుంది. కొమ్మమూరు కాలువ మంచినీటితో కూడిన పంటకాలువ కాగా, బకింగ్‌హాం కాలువ ఉప్పునీటి కాలువ. అప్పట్లో కాలువపై రవాణాకు అనుగుణంగా కాకినాడ నుంచి చెన్నై వరకు పలు చోట్ల లాకులను నిర్మించారు. ఈ లాకులన్నింటినీ 150 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పు గల చాంబర్లతో ఏర్పాటు చేయడం జరిగింది.

బకింగ్ హాం కాలువ ▶ 2లో

నిర్ణయాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తాం..

- ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్.లక్ష్మణరావు
- బాపట్లలో విస్తృతంగా ప్రచారం
- సంఘీభావం తెలిపిన ప్రజాసంఘాలు



ఓటేయాలని మహిళా ఉద్యోగులను కోరుతున్న కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి-బాపట్ల

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రజాసంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, పెన్షనర్, కార్మిక సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ ప్రోగ్రెస్ డెమోక్రసీ ఫ్రంట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తమకు ఒకటో ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఎమ్మెల్సీ కేఎస్.లక్ష్మణరావు కోరారు. గురువారం ప్రజాసంఘాల నాయకులతో కలిసి ఆయన పలు విద్యాసంస్థలు కలెక్టరేట్లో ఆయన పట్టభద్రులైన ఓటర్లను కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అనంతరం పట్టణంలో ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2007లో శాసనమండలి తిరిగి పునరుద్ధరించిన తర్వాత ఆ రోజు చుక్కా రామయ్య, ప్రొఫెసర్ నాగేశ్వర్‌తో సహా ఏడుగురు గెలుపొంది పిడిఎఫ్ ప్రోగ్రెస్ డెమోక్రటిక్ ఫ్రంట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ 18 ఏళ్లలో 14 మంది పిడిఎఫ్ ఎమ్మెల్సీలుగా గెలిచారన్నారు. ఎమ్మెల్సీలుగా శాసనమండలిలో నిర్మాణాత్మక ప్రతిపక్షంగా వ్యవహరిస్తూ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు, నిరుద్యోగులు, కౌలు రైతులు, రైతులు, అంగన్వాడీలు, ఆశాలు, కాంట్రాక్టు ఉద్యోగులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలపై పోరాటం చేశామన్నారు. శాసనమండలిలో సమస్యలు లేవనెత్తడంతో పాటు బయట జరిగే ఉద్యమాలకు సైతం సంపూర్ణంగా మద్దతు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం కొన్ని రాజకీయ పార్టీలు ఎన్నికలలో రంగప్రవేశం చేసినప్పటికీ రెండు జిల్లాల్లో విస్తతంగా పర్యటించి పిడిఎఫ్ అభ్యర్థుల వల్ల జరిగే ప్రయోజనాలను వివరించడం జరుగుతోందన్నారు. తమకు సంఘీభావం తెలుపుతూ కార్మికులు, ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, నిరుద్యోగులు పెద్దఎత్తున ఆదరణ వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ఈ నెల 27న జరిగే ఎన్నికల్లో గెలుపొందటానికి పూర్తిగా అవకాశాలు ఉన్నాయన్నారు. అందువల్ల కష్ణా, గుంటూరు జిల్లాల్లో గ్రాడ్యుయేట్లుగా నమోదైన ఓటర్లందరూ తమకు ఓటేసి గెలిపించాలని కోరారు. ఖచ్చితంగా తాము ఒక నిర్మాణాత్మక ప్రతిపక్షంగా ప్రజల గొంతుకగా ప్రజల సమస్యలను వినిపించే వాణిగా ఉంటామన్నారు. ప్రధానంగా ప్రైవేట్ విద్యాసంస్థల్లో 1.20 లక్షల మంది ఉపాధ్యాయులు ఉన్నారని, వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇచ్చే విధంగా కషి చేస్తామన్నారు. హెల్త్ కార్డులు ప్రభుత్వమే అందజేసే విధంగా కషి చేస్తామన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్, ఉపాధ్యక్షులు సిహెచ్ గంగయ్య, సీనియర్ నాయకులు నూతనపాటి కోటేశ్వరరావు, వై.భాస్కరరావు, కె.నాగేశ్వరరావు, కొండయ్య, ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు అనిల్‌కుమార్, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



పొదిలిలో తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న నాయకులు

వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

తహశీల్దార్ కార్యాలయాల వద్ద ప్రజాసంఘాల ధర్నా

ప్రజాశక్తి-పొదిలి

వెలిగొండ ప్రాజెక్టుకు వెంటనే రాష్ట్ర బడ్జెట్‌లో రూ.2 వేల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ జిల్లావ్యాప్తంగా ప్రజాసంఘాల ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించి.. వచ్చే వ్యవసాయ సీజన్‌కు సాగునీరు విడుదలచేయాలని ఎపి రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పెంట్యాల హనుమంతరావు డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, కార్మిక, ప్రజాసంఘాల పిలుపు మేరకు పొదిలిలోని తహశీల్దారు కార్యాలయం వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యంత వెనుకబడిన ప్రకాశం పశ్చిమ ప్రాంత ప్రజల చిరకాల కల వెలిగొండ ప్రాజెక్టును సకాలంలో పూర్తిచేయడంలో పాలకులు విఫలమయ్యారని విమర్శించారు. నాటి నుండి నేటి వరకు టిడిపి, వైసిపి, కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేశాయన్నారు. ఫలితంగా నిత్యం కరువు, దుర్భిక్షంతో కునారిల్లుతున్న ప్రాంతంలో చేపట్టిన వెలిగొండ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసి 29 ఏళ్లు గడిచినా నేటికీ పూర్తి కాలేదని అన్నారు. ఎన్నికల్లో ఓట్లు దండుకోవటానికి ప్రాజెక్టును అవకాశంగా వాడుకుంటున్నారే తప్ప పూర్తిచేసి ప్రజలను ఆదుకోవడంలో చిత్త శుద్ధి లేదన్నారు. ప్రభుత్వం చెబుతున్నట్లుగా రెండేళ్లలో ప్రాజెక్ట్ పనులు

▶ 2లో

ఆక్రమణల చెరలో బకింగ్‌హామ్ కెనాల్

(మొదటిపేజీ తరువాయి)

బ్రిటిష్ వారి హయాంలో ఇది ఒక వెలుగు వెలిగి ఇప్పటి పాలకుల నిర్లక్ష్యంతో ఉపయోగంలో లేకుండా పోయింది. దక్షిణ భారతావని 1876, 1878 లో కరువు కోరల్లో చిక్కుకున్న సందర్భంలో ఆహార ధాన్యాల తరలింపులో ఈ కాలువ కీలకపాత్ర పోషించింది. 1880 నుంచి 1940 వరకు అతితక్కువ ఖర్చులో ప్రజల, సరకుల రవాణా సౌకర్యానికి ఈ కాలువ ఉపయోగపడింది. స్వాతంత్ర్యానంతరం 1947 నుంచి దీన్ని ఉపయోగించటం తగ్గింది. అప్పటికి రైల్వే లైన్ అందుబాటులోకి రావడంతో ఈ కాలువ ద్వారా రవాణా నిలిచిపోయింది. కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లా పరిధిలో ఉన్న కొమ్మమూరు కాలువగా ద్వారా పడవల రవాణా నిలిచిపోయినప్పటికి సాగు, తాగునీటి కాలువగా ఉంది. జిల్లాలోని పెదగంజాం నుంచి పిలవబడే బకింగ్‌హాం కాలువ ఉప్పునీటితో ఉంటుంది. జలరవాణా నిలచిపోవడంతో ఈ కాలువ భారీగా ఆక్రమణలకు గురయింది.కొన్ని చోట్ల కాలువ తన రూపురేఖలను కోల్పోయింది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో పెదగంజాం నుంచి కొత్తపట్నం, పాకల, మీదుగా ఉన్న బకింగ్‌హాం కాలువకు సంబంధించి వేల ఎకరాల కాలువ భూములు ఆక్రమణలను గురయ్యాయి. ఆక్రమణదారులు ఉప్పు తయారీ, రొయ్యల చెరువుగా మార్చేశారు. లాకుల వద్ద ఉన్న టేకుచెక్కలు, ఇనుప గడ్డర్లు మాయమయ్యాయి. ప్రస్తుతం ఈ భూములన్నీ అధికారం అండగా ఉన్న నేతల ఆక్రమణలో ఉన్నట్లు తెలుస్తోంది.

జాతీయ జలమార్గం-4గా కేంద్రం ప్రతిపాదన

కేంద్రప్రభుత్వం జలరవాణా మార్గాల అభివృద్ధిలో భాగంగా తెలంగాణలోని వజీరాబాదు నుండి ప్రకాశం బ్యారేజి వరకు ఉన్న కష్ణా నది, భద్రాచలం వద్ద నుండి ధవళేశ్వరం వరకూ ఉన్న గోదావరి, కాకినాడ కాలువ, ఏలూరు కాలువ, కృష్ణా కాలువ, కొమ్మమూరు కాలువ, బకింగ్‌హాం కాలువలన్నింటినీ కలిపి జాతీయ జలమార్గం-4గా అభివృద్ధి చేయాలని ప్రణాళికలు రూపొందించారు. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతాలను కలిపే 1,095 కిలోమీటర్ల పొడవైన దీన్ని భారత జాతీయ జలమార్గం-4గా ప్రకటించారు. జాతీయ జలమార్గాల బిల్లు ద్వారా 2008 నవంబర్‌లో దీన్ని జాతీయ జలమార్గంగా ప్రకటించారు. అప్పట్లో 2013 నాటికి ఈ జలమార్గాన్ని పూర్తి చేయాలని తలపెట్టారు. కానీ నేటికీ జాతీయ జలమార్గం-4 గురించిన ఊసే లేకపోయింది.

వెలిగొండ ప్రాజెక్టుకు రూ.2 వేల కోట్లు కేటాయించాలి

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి కావాలంటే ఫిబ్రవరి 28న ప్రవేశపెట్టే రాష్ట్ర బడ్జెట్లో రూ.2 వేల కోట్ల నిధులు కేటాయించి.. ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. లేకుంటే మాయ మాటలతో కాలం గడుపుతూ ప్రజలను మోసంచేసే ప్రభుత్వంగా భావించాల్సి వస్తుందన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.రమేష్ మాట్లాడుతూ నాగార్జున సాగర్ రెండోదశ పేరుతో పొదిలికి గతంలో అన్యాయం చేశారని, మరోసారి అన్యాయం జరగకుండా ఉండాలంటే వెలిగొండ ప్రాజెక్టు పరిధిలో మండలం మొత్తం చేర్చాలన్నారు. పొదిలి పట్టణంలో తాగు, వాడుకనీటి సమస్య పరిష్కారానికి పొదిలి పెద్ద చెరువును సాగర్ నీటితో నింపే పనులకు నిధులు విడుదల చేసి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఎన్నికల్లో ప్రస్తుత శాసనసభ్యులు ఇచ్చిన హామీ నెరవేరే విధంగా బడ్జెట్లో కేటాయింపులు చేసి పనులు పూర్తి చేయాలన్నారు. అనంతరం పొదిలి తహశీల్దార్ కె.క్రిష్ణారెడ్డికి వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతుసంఘం నాయకులు ఎన్.వెంకటేశ్వరెడ్డి, కె.పేరిరెడ్డి, బి.శ్రీనివాసులు, కె.శేషగిరి, టి.నరసయ్య, సిఐటియు నాయకులు బి.కోటేశ్వర రావు, ఆర్.తిరుపతయ్య, చెన్నకేశవులు, సుబ్బయ్య, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్య దర్శులు ఎ.బాదుల్లా, ఎస్‌కె.మదార్‌వలి పాల్గొన్నారు.

చిత్రలేఖనంపై వర్క్‌షాప్

ప్రజాశక్తి - వేటపాలెం

మండల పరిధిలోని పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్‌లో ప్రశాంత్‌రెడ్డి పంచ వత్తుల భావ ప్రకటనా వేదిక ఆద్వర్యంలో మనో వికాసం చిత్రలేఖనంపై గురువారం వర్క్ షాప్ నిర్వహించారు. ఈ వర్క్ షాప్‌లో పందిళ్ళపల్లి ఎంపిపిఎస్‌కు చెందిన 10 మంది బాలబాలికలు పాల్గొన్నారు. దేవికీర్తన చిత్రలేఖనం లో ప్రథమ స్థానం సాధించింది. అదేవిధంగా జె.పూజిత్ ద్వితీయ, పి. నాగనిఖిల తతీయ స్థానం సాధించారు. ఎస్.అలేఖ్య ప్రత్యేక బహుమతి ని సాధించింది. స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ శేఖర్ బాబు చేతుల మీదుగా విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.ఈ కార్యక్రమంలో నాయుడు ప్రతాప్ రెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

రోటరీ ఆధ్వర్యంలో రక్తదానం

ప్రజాశక్తి- అద్దంకి

మండల పరిధిలోని చక్రాయపాలెం గ్రామానికి చెందిన ముట్లూరి తిరుపాలు అనారోగ్యంతో పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేశారు. వైద్యులు పరీక్షలకు నిర్వహించి రక్తహీనత సమస్య ఎక్కువగా ఉందని అత్యవసరంగా బి పాజిటివ్ రక్తం ఎక్కించాలని తిరుపాలు కుటుంబ సభ్యులకు సూచించారు. దీంతో తిరుపాలు కుటుంబ సభ్యులు రోటరీ బ్లడ్ బ్యాంకు డైరెక్టర్,రోటరీ కార్యదర్శి చుండూరి మురళీ సుధాకర్ రావు ఆశ్రయించారు. దీంతో సక్పందించిన మురళీ సుధాకర్ రావు అద్దంకి మెడికల్ అసోసియేషన్ సెక్రటరీ నాగసూరి హనుమంతరావు కు విషయం తెలిపి ఆయన్ని ప్రోత్సహించి రక్త దానం చేయించారు. ఈ సందర్భంగా రక్తదాత హనుమంతరావును రోటరీ అధ్యక్షులు చప్పిడి వీరయ్య, ఉపాధ్యక్షులు బాచిన శివధర, పూర్ణచంద్ర రావు,ఎజిపి యరమోతు రమేష్ బాబు అభినందించారు.

ఎల్‌ఐసి ఉద్యోగుల నిరసన



నిరసన తెలుపుతున్న ఎల్‌ఐసి ఉద్యోగులు

ప్రజాశక్తి - అద్దంకి : స్థానిక ఎల్‌ఐసి బ్రాంచి వద్ద గురువారం మధ్యాహ్నం ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వన్ అవర్ స్ట్రైక్ నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ అనేక సంవత్సరాల నుంచి రిక్రూట్మెంట్ లేదిని తెలిపారు. దీంతో నూతన ఉద్యోగాల భర్తీ నిలిచిపోయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనిన్ ప్రెసిడెంట్ వినీత్, సెక్రటరీ సత్యనారాయణ, ట్రెజరర్ రవికుమార్, జాయింట్ సెక్రెటరీ శ్రీవాణి తదితరులు పాల్గొన్నారు.

సివిల్ సప్లయి కార్మికుల ధర్నా

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

సివిల్ సప్లయి హమాలీలకు పెంచిన కూలీ రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలని గురువారం యర్రగొండపాలెం తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి డీకేఎం రఫీ మాట్లాడుతూ ప్రభుత్వ పౌర సరఫరాల గోడౌన్‌లో లోడింగ్, అన్‌లోడింగ్ చేస్తున్న హమాలీలకు ప్రభుత్వం రూ.25 నుంచి రూ.27 కూలీ పెంచిందన్నారు. కూలీ పెంచినట్లు ప్రభుత్వ జీవో ఇవ్వకపోవడంతో అమలు కావడం లేదన్నారు. పెరిగిన రేట్లు 14 నెలలుగా రావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి పెరిగిన కూలీలు ఏరియర్స్ వెంటనే ఇవ్వాలని లేకుంటే పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగిరెడ్డి, బాల కాశయ్య, పి.శ్రీను, ఎన్.బాలయ్య, రామాంజనేయులు, అనిల్, వీరాంజనేయులు, మల్లయ్య, నారాయణ, బషీర్, తదితరులు పాల్గొన్నారు.



చీమకుర్తిలో ధర్నా చేస్తున్న సివిల్ సప్లయి కూలీలు

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

చీమకుర్తి: పౌర సరఫరాల సంస్థలో పనిచేస్తున్న హమాలీ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని సిఐటియు మండల కార్యదర్శి పల్లాపల్లి ఆంజనేయులు డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక సివిల్ సప్లయి గోడౌన్ ఎదుట రాష్ట్ర సంఘం పిలుపుమేర కార్మికులు నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఆంజనేయులు పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో హమాలీల కూలి రేట్లు పెంచుతామని ఒప్పందం జరిగిందని అన్నారు. అయితే జీవో ఇప్పటికి విడుదల చేయలేదని పేర్కొన్నారు. కూలి రేట్లు రూ 25 నుంచి 28 రూపాయలకు టెన్స్ లేదని పేర్కొన్నారు. వెంటనే కూలి రేట్ల జీవోను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. 2024 జనవరి నుంచి అరియర్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హవాలి వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బిండె ఆంజనేయులు మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసుకున్న ఒప్పందం ప్రకారం జీవోలను తక్షణ విడుదల చేయాలని లేనియెడల కార్మికులతో సమ్మెబాట పట్టాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు ఆర్ నాగరాజు, కే ఆంజనేయులు, రాంబాబు, నరసయ్య, వెంకయ్య, కార్మికులు పాల్గొన్నారు.



ప్రమాదస్థలంలో క్షతగాత్రులు

బైక్‌ను ఢీకొన్న బస్సు

ఒకరు మృతి, మరొకరికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

బైకను బస్సు ఢీకొన్న ప్రమాదంలో ఇకరు మృతి చెందగా మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం కావూరులో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. నగరం మండలం, పెదమట్లపూడి గ్రామ శివారు లుక్కా వరి పాలెం గ్రామానికి చెందిన అట్ల దుర్గాప్రసాద్ (25), కేసన గోపి స్నేహితులు. వీరిద్దరూ మిర్చి నారు కోసం బైక్‌పై బాపట్ల వెళ్లి నారును పరిశీలించి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో కావూరు గ్రామం వద్ద ఆర్టీసీ బస్సు రేపల్లె నుంచి గుంటూరు వెళుతూ లారిని ఓవర్ టేక్ చేసే క్రమంలో బైక్‌ను ఢీకొట్టింది. దుర్గాప్రసాద్ అక్కడికక్కడే మృతి చెందగా, కేసన గోపి తలకు తీవ్ర గాయాలయ్యాయి. 108 వాహనంలో మొదటగా తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అనంతరం మెరుగైన వైద్య కోసం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అట్ల దుర్గాప్రసాద్ మతదేహాన్ని రేపల్లె ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. చెరుకుపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-గిద్దలూరు రూరల్

గిద్దలూరు మండలంలోని కృష్ణంశెట్టిపల్లిలో గురువారం ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించి, అనధికారికంగా మద్యం కలిగి ఉన్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసుకొని అతని వద్ద నుంచి 9 మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు గిద్దలూరు ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జయరాజు తెలిపారు.

కోళ్ల ఫారాల్లో తనిఖీ

ప్రజాశక్తి-చీమకుర్తి

మండలంలో బర్డ్‌ఫ్లూ వ్యాధి లేదని, ప్రజలు నిరభ్యంతరంగా కోడి మాంసం, గుడ్లు తినవచ్చని పల్లామల్లి పశువైద్యాధికారి టి.మను రూపు పేర్కొన్నారు. బుధవారం ఆయన బండ్లమూడి, పల్లమల్లి గ్రామాల పరిధిలో ఉన్న కోళ్ల ఫారాలను పరిశీలించారు. రైతులను అడిగి సమస్యలు తెలుసుకున్నారు. కోళ్లకు ఎలాంటి అనారోగ్య లక్షణాలు కనిపించినా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు



చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎస్పీ దామోదర్

సుభాస్ చంద్రబోస్‌కు ఘన నివాళి

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని ఆలకూరపాడు గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు అనుమాల సుభాష్ చంద్రబోస్ తొమ్మిదో వర్ధంతి సందర్భంగా జిల్లా ఎస్పీ దామోదర్ అనుమాల సుభాష్ చంద్రబోస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ రాజకీయంగా గ్రామంలో ప్రతి ఒక్కరిని కలుపుకుని పోయే వ్యక్తి అని కొనియాడారు. అదేవిధంగా అన్న బాటలో తమ్ముడు అనుమాల రవిచంద్ర ప్రతి ఒక్కరిని పలకరిస్తూ తన వంతు పేదలకు సహాయం చేస్తూ అన్న బాటలో రవిచంద్ర కూడా మంచి మనసున్న వ్యక్తిని కొనియాడారు. టంగుటూరు మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు మాట్లాడుతూ అనుమాల సుభాష్ చంద్రబోస్ అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగరాయకొండ సిఐ చావా హజరత్తయ్య, టంగుటూరు ఎస్ఐ నాగమల్లేశ్వరరావు పాల్గొన్నారు.

శేషాద్రి మాతృమూర్తికి నివాళి

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మండలంలోని చిన్నగుడిపాడు గ్రామానికి చెందిన నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు దొడ్డా శేషాద్రి మాతమూర్తి దొడ్డా వెంకట సుబ్బమ్మ (70) వృద్ధాప్యంతో మృతిచెందగా గురువారం ఆమె భౌతికకాయాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి ఎరిక్షన్‌బాబు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు భట్టు సుధాకర్‌రెడ్డి, ఏరువ మల్లికార్జున రెడ్డి, ఈదర మల్లయ్య, నాగేంద్రబాబు, మౌలాలి, సుబ్బారెడ్డి తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పరీక్ష అట్టలు పంపిణీ

ప్రజాశక్తి-సంతనూతలపాడు

శివాజీ జయంతి సందర్భంగా స్థానిక సునీల్ ప్రైమరీ స్కూల్‌లో విద్యార్థులకు టీడీపీ నాయి బ్రాహ్మణ సాధికారిక కమిటీ కన్వీనర్ కరేటి నరసింహారావు ఆధ్వర్యంలో పరీక్ష అట్టలను గురువారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ జడ్పీటీసీ, బాపట్ల పార్లమెంటరీ టీడీపీ ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాసరావు పాల్గొన్నారు. అట్టలను అందచేసిన దాత కరేటి నరసింహారావుకు ప్రిన్సిపాల్ గుంటూరు సుభాషిణి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కుంచాల అంజి, ఉపాధ్యాయురాలు గుంటూరు విజయలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

వేడి పాలు పడి విద్యార్థికి గాయాలు

కిమ్స్‌లో బాలుడిని పరామర్శించిన మంత్రి స్వామి

ప్రజాశక్తి-టంగుటూరు, ఒంగోలు కలెక్టరేట్

వేడి వేడి పాలు మీద పడటంతో విద్యార్థికి తీవ్ర గాయాలైన సంఘటన టంగుటూరులోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో గురువారం జరిగింది. మర్రిపూడి మండలం, కూచిపూడి గ్రామానికి చెందిన ఎం.మధుమోహన్ టంగుటూరు మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం విద్యార్థితో పని చేపిస్తున్న క్రమంలో కాగే పాలు విద్యార్థి మీద పడి తీవ్ర గాయాలయ్యాయి. మధుమోహన్‌ని టంగుటూరులోని ఆరాధ్య హాస్పిటల్‌కి తరలించి చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం ఒంగోలులోని కిమ్స్‌కు తరలించారు.

మంత్రి స్వామి పరామర్శ

వేడిపాలు మీద పడి గాయపడి చికిత్స పొందుతున్న విద్యార్థిని ఒంగోలు కిమ్స్ వైద్యశాలలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాలా వీరాంజనేయ స్వామి పరామర్శించారు. విద్యార్థి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. సీఎం.ఆర్.ఎఫ్ నిధులతో విద్యార్థికి మెరుగైన వైద్యం అందిస్తున్నామని తెలిపారు. విద్యార్థి ప్రాణాలకు ఎటువంటి ప్రమాదం లేదన్నారు. ఇటువంటి ఘటనలు పునరావతం కాకుండా చూడాలన్నారు. ఈ ఘటనలో సిబ్బంది నిర్లక్ష్యం ఉంటే తప్పనిసరిగా చర్యలు తీసుకుంటామన్నారు. పూర్తి విచారణ చేయిస్తామని మంత్రి తెలిపారు.



బాలుడిని పరామర్శిస్తున్న మంత్రి స్వామి

పెద్దదోర్నాలలో వాహనాల రద్దీ

ప్రజాశక్తి-పెద్దదోర్నాల

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఇతర రాష్ట్రాల నుంచి శ్రీశైలం వచ్చి పోయే వాహనాలతో గురువారం భారీ రద్దీ నెలకొంది. పెద్దదోర్నాలలోని అటవీ శాఖ చెక్‌పోస్టు నుంచి సుమారు రెండు కిలోమీటర్లు పొడవున మూడు వరుసలలో వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగింది. అటవీ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో ట్రాఫిక్‌ను తొలగించేందుకు గంటల పాటు శ్రమించాల్సి వచ్చింది. పరిస్థితి ఇప్పుడే ఇలా ఉంటే ఈనెల 24 నుంచి 28వ తేదీ వరకు మరిన్ని వాహనాలు వచ్చే అవకాశం ఉన్నట్లు అధికారులు చెబుతున్నారు. ట్రాఫిక్‌కు అంతరాయం కలిగి భక్తులు ఇబ్బంది పడకుండా పోలీస్, అటవీ శాఖ సిబ్బందిని ఎక్కువ మందిని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వాహనాలు వెళ్లేలా తగిన ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు.

24 నుంచి వాహనాలకు అనుమతి

ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వందలాదిగా వచ్చే వాహనాలను దృష్టిలో పెట్టుకొని ఈనెల 24వ తేది నుంచి 28వ తేదీ వరకు దోర్నాల చెక్‌పోస్టు నుంచి శ్రీశైలంకు వచ్చి పోయే వాహనాలను అటవీ ప్రాంతంలోకి 24 గంటలు పాటు నిరంతరాయంగా అనుమతి ఇచ్చినట్లు పెద్దదోర్నాల ఎఫ్ఆర్వో జీవన్ కుమార్ తెలిపారు.



భారీగా నిలిచిన వాహనాలు

జడ్పీటీసీ వెంకటేశ్వర్లుకు వైసీపీ నాయకుల పరామర్శ



లక్ష్మమ్మకు నివాళులర్పిస్తున్న వైసీపీ నాయకులు

ప్రజాశక్తి-పొన్నలూరు

జడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు తల్లి లక్ష్మమ్మ దశదిన కర్మకు దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, మాజీ మంత్రి ఆదిమూలపు సురేష్ బాబు, పిడిసిసి బ్యాంక్ మాజీ చైర్మన్ మాదాసి వెంకయ్య హాజరై లక్ష్మమ్మ గారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. జడ్పీటీసీ వెంకటేశ్వర్లును పరామర్శించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు దుద్దుగుంట మల్లికార్జున్ రెడ్డి, మన్యం చిన్న వెంకటేశ్వర్లు, పిల్లి తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.



అక్రమంగా నిర్మిస్తున్న లేఅవుట్లలో నిర్మాణాలను అడ్డుకుంటున్న పంచాయతీ కార్యదర్శి అంకయ్య

లేఅవుట్ నిర్మాణాల అడ్డగింత

ప్రజాశక్తి-కొండపి

కొండపి మండలంలోని వ్యవసాయ భూమిలో అక్రమంగా లేఅవుట్లు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పంచాయతీ కార్యదర్శి బిళ్ల అంకయ్య తెలిపారు. గురువారం కొండపిలోని పొదిలి రోడ్డులో వ్యవసాయ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న లే అవుట్లను పంచాయతీ పర్మిషన్ లేనందున నిర్మాణాలను అడ్డుకున్నారు. ఈ సందర్భంగా కార్యదర్శి మాట్లాడుతూ అనుమతులు లేకుండా లేఔట్లు నిర్మిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కొండేపిలోని కేజీ కండ్రికలో వ్యవసాయ భూమిలో అక్రమంగా నిర్మిస్తున్న లేఅవుట్లను పరిశీలించారు.



ఎరువుల దుకాణంలో తనిఖీ నిర్వహిస్తున్న అధికారులు

ఎరువుల దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి- చెరుకుపల్లి

చెరుకుపల్లిలోని ఎరువులు, పురుగుమందుల దుకాణాలల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గురువారం దాడులు నిర్వహించారు. చెరుకుపల్లిలోని గుప్తా ట్రేడర్స్, ఆరుంబాకలోని మరో దుకాణంలో తనిఖీలు చేపట్టారు. జిల్లా విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్‌పి డి. సూర్య శ్రావణ్ కుమార్ ఆదేశాల మేరకు అధికారులు, మండల వ్యవసాయ అధికారి, సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరువుల స్టాక్ వ్యత్యాసాలను గుర్తించారు. కాల పరిమితి దాటిపోయిన పురుగుమందులను గుర్తించి సీజ్ చేశారు. అనుమతి పత్రాలు లేకుండా అమ్మడానికి సిద్ధంగా ఉంచిన పలు బయో కంపెనీలకు సంబంధించిన వివిధ రకాల పురుగుమందుల అమ్మకాలను నిలుపుదల చేశారు. ఆ దుకాణాలపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి కి ఆదేశాలు జారీ చేశారు. ఈ దాడుల్లో విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎఒ ఆదినారాయణ, ఇన్‌స్పెక్టర్లు చంద్రశేఖర్, పి.శివాజీ, సిబ్బంది, మండల వ్యవసాయాధికారి ఎ. మహేష్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఈవూరి గణేష్‌తో కొక్కిలిగడ్డ చెంచయ్య

గణేష్‌ను కలిసిన 'కొక్కిలిగడ్డ'

ప్రజాశక్తి-బాపట్ల

పార్టీ బలోపేతానికి వైసిపి నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని వైసిపి రేపల్లె నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ఈవూరి గణేష్ తెలిపారు. వైసిపి బాపట్ల జిల్లా యువజన అధ్యక్షుడు కొక్కిలిగడ్డ చెంచయ్య గణేష్‌ను గురువారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా , మండల యువజన విభాగాల కమిటీలను నియమించాలన్నారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మండల వైసిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కూలీల ద్వారానే పనులు : ఎంపిడిఒ

ప్రజాశక్తి - పంగులూరు



మాట్లాడుతున్న ఎంపిడిఒ

మండల పరిధిలోని గ్రామాల్లో కూలీల ద్వారా ఉపాధి పనులు చేయించాలని ఎంపిడిఒ కె. స్వరూప రాణి తెలిపారు. గురువారం ఎంపిడిఒ విలేకర్లతో మాట్లా డారు. ప్రతి గ్రామంలోనూ కూలీలకు ఉపాధి పనులు చూపించాలన్నారు. వారికి కొలతల ప్రకారం పని చూపించి పనికి తగ్గ కూలి వచ్చే విధంగా చూడాలని టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లకు సూచించారు. కూలీలను కూడా కొలతల ప్రకారం చేసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పనికి రాని వారికి మస్టర్ వేయటానికి వీలు లేకుండా మొబైల్ యాప్ లో అప్డేట్స్ ఇచ్చినట్లు తెలిపారు. ఎవరు కూడా అవినీతికి పాల్పడకుండా సక్రంగా ఉపాధి పనులను, నిధులను వినియోగించు కోవాలని ఫీల్డ్ అసిస్టెంట్లను సూచించారు. రూరల్ డెవలప్మెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు ఉపాధి హామీ పథకంలో 25 రైతు వారి కుంటల నిర్మాణం జరగాలని, అందుకుగాను సిబ్బంది సకాలంలో స్పందించి పనిచేయాలని కోరారు. మండలానికి 150 ఇంకుడు కుంటలు టార్గెట్‌గా నిర్ణయించినందున ఇంకుడు గుంతలను త్వరగా నిర్మాణం చేపట్టాలని తెలిపారు.

ఉద్యోగ భద్రత, సమ్మె ఒప్పందాల భరోసా కోసం

దశలవారీ పోరాటాలు

ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు

ప్రజాశక్తి - చీరాల

కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల పర్మినెంట్, సమ్మె కాలపు ఒప్పందాలు అమలు కోసం దశల వారి పోరాటాలు చేస్తూ కార్మికులకు అండగా ఉంటామని ఎపి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ (సిఐటియు) రాష్ట్ర కార్యదర్శి కె.ఉమామహేశ్వరరావు తెలిపారు. చీరాలలో మున్సిపల్ కార్మికులతో గురువారం గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హయాంలో పొరుగు సేవలు కార్మికుల కోసం ఏర్పాటు చేసిన ఆప్కాస్‌ను రద్దు చేయాలని మంత్రివర్గం తీర్మానించినట్లు వార్తలు వినిపిస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంతో ఆప్కాస్‌లో ఉన్న పొరుగు సేవల కార్మికులు భయాందోళన చెందుతున్నట్లు తెలిపారు. ఆప్కాస్ ఏర్పాటు కాకముందు మున్సిపాలిటీలోని ప్రతి సెక్షన్‌కు దళారీ వ్యవస్థ కొనసాగేదని తెలిపారు. కార్మికుల జీతభత్యాల చెల్లింపు దళారీల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉండేదని తెలిపారు. దళారీలు ప్రతి నెలా జీతాలు చెల్లించకుండా ఐదు నుంచి ఆరు నెలల పాటు జీతాలు బకాయిలు పెట్టేవారని తెలిపారు. జీతాలలోనూ పెద్ద ఎత్తున కోతలు విధించి కార్మికులను దగా చేసేవారని తెలిపారు. బ్యాంకు పాస్ పుస్తకాలు కూడా వారి దగ్గరే పెట్టుకుని కార్మికులను వేధింపులకు గురి చేసిన పరిస్థితి ఉందన్నారు. ఆప్కాస్ వ్యవస్థ ఏర్పాటు చేసిన తర్వాత వీటన్నిటికీ చెల్లు చీటీ జరిగినట్లు తెలిపారు. దళారీ వ్యవస్థ స్థానంలో ప్రభుత్వమే మధ్యవర్తి పాత్ర పోషించే ఆప్కాస్ వ్యవస్థను తెచ్చినట్లు తెలిపారు. అయితే ప్రభుత్వం ఆప్కాస్‌ను రద్దుచేసి ఒప్పంద కార్మికులందరినీ పర్మినెంట్ చేస్తుందని కార్మికులు వేయి కళ్ళతో ఎదురు చూస్తున్నట్లు తెలిపారు. అయితే గురువారం నిర్వహించిన మంత్రివర్గం సమావేశంలో అందుకు భిన్నంగా ఆప్కాస్‌ను రద్దుచేసి తిరిగి దళారీ వ్యవస్థను తెచ్చిపెడుతున్నట్లు ప్రభుత్వ ప్రకటన విడుదల కావడం తీవ్ర విచారకరమని తెలిపారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు, శాశ్వత స్వభావం కలిగిన విధులు నిర్వహిస్తున్న మున్సిపల్ పారిశుధ్య, ఇంజినీరింగ్ విభాగాలకు చెందిన ఒప్పంద కార్మికులను పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాలు పర్మినెంట్‌తోపాటు గత సమ్మె కాలపు ఒప్పందాలు అమలు కోసం దశల వారి పోరాటం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే ఈనెల 20,21 తేదీల్లో స్థానిక మంత్రులు, ఎమ్మెల్యేలకు వినతిపత్రాలు అందజేయనున్నటు తెలిపారు. 24 న ముఖ్యమంత్రి ఉత్తరాలు పంపడం, 25,26 తేదీల్లో మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లుకు వినతిపత్రాలు అందజేయనున్నట్లు తెలిపారు. మార్చి 5న చలో విజయవాడ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు చీరాల కమిటీ అధ్యక్షుడు ఎన్. బాబూరావు, మున్సిపల్ యూనియన్ జిల్లా నాయకులు సిహెచ్. వీరాస్వామి, స్థానిక కమిటీ నాయకులు జి.ఇమ్మానియెల్, క్రాంతి సాగర్, బి.రాంబాబు, సిహెచ్. నాగేశ్వరరావు, చాంద్ బాషా, పి.సురేష్, వేపురి రంజిత్, పి.వెంకటేశ్వర్లు, జి.కోటేశ్వరమ్మ, బి.కుమారి, ఒ.సంధ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కె.ఉమామహేశ్వరరావు

పిడిఎఫ్ నేత లక్ష్మణరావును గెలిపించాలి

ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచారం

ప్రజాశక్తి- భట్టిప్రోలు

నిస్వార్థపరుడు నిజాయతీ కలిగి ప్రజల పక్షాన పోరాడే విద్యావంతుడు మేధావి కెఎస్.లక్ష్మణరావును పట్టభద్రుల ఎమ్మెల్సీగా గెలిపించాలని చేనేత కార్మిక సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు. లక్ష్మణరావును గెలిపించాలని కోరుతూ మండల పరిధిలోని ఐలవరం గ్రామంలో గురువారం ప్రచారం నిర్వహించారు. ఓటర్లను కలిసి లక్ష్మణరావును గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా హనుమంతరావు మాట్లాడుతూ మేధావుల సభలో మేధావిగా ఉన్న లక్ష్మణరావుని గెలిపించటం ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలిపారు. గత 14 సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ఉంటూ కార్మిక కర్షక రైతు ఉపాధ్యాయ ఉద్యోగ సమస్యలపై పోరాటాల నిర్వహించిన పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావు మరోమారు ఎమ్మెల్సీగా గెలిపిస్తే నిరుద్యోగ, ప్రజా సమస్యలను పెద్దల సభలో గళం విప్పేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ విషయాన్ని ప్రతి ఓటరు గుర్తెరిగి నిజాయతీపరుడైన లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘ నాయకులు దీపాల సత్యనారాయణ, దొంతు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



భట్టిప్రోలులో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

రేపల్లె : ఉమ్మడి కష్ణ, గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ప్రజా, కార్మిక, కర్షక, చిరు ఉద్యోగుల గొంతుక పిడిఎఫ్ అభ్యర్థి ఎమ్మెల్సీ కెఎస్. లక్ష్మణరావును గెలపించాలని కోరుతూ ప్రజా సంఘాలు నాయకులు గురువారం విస్తత ప్రచారం నిర్వహించారు.సిఐటియు జిల్లా అధ్యక్షుడు సిహెచ్.మణిలాల్, ప్రజా సంఘాల నాయకులతో కలిసి విస్తతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మణిలాల్ మాట్లాడుతూ పోస్టల్, విద్యుత్, వైద్య రంగం ప్రైవేటు పర్వం కాకుండా ఉండాలంటే కార్మిక కర్షకుల గొంతుక పిడిఎఫ్ అభ్యర్థి లక్ష్మణరావును గెలిపించుకోవాలన్నారు. నీతి, నిజాయతీగా పనిచేసే నిర్మాణాత్మక ప్రతిపక్షమే పిడిఎఫ్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



రేపల్లెలో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

కల్తీ లేని ఆహారాన్ని అందించాలి

జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గరికపాటి ప్రభాకర రావు

ప్రజాశక్తి - బాపట్ల

ప్రజలకు నాణ్యమైన కల్తీ లేని ఆహార పదార్థాలు అందించేందుకు హోటళ్లు, రెస్టారెంట్లు, కిరాణా దుకాణాల వ్యాపారులు, ఆహార పదార్థాల విక్రేతలు తప్పనిసరిగా ఆహార భద్రత శిక్షణ ధ్రువీకరణ శిక్షణ పొందాలని జిల్లా అసిస్టెంట్ ఫుడ్ కంట్రోలర్ గరికపాటి ప్రభాకర రావు తెలిపారు. బాపట్టణ పట్టణంలోని విజయలక్ష్మి పురంలో ఫుడ్ సేఫ్టీ ట్రైనింగ్ సర్టిఫికేషన్ జిల్లా శాఖ కార్యాలయాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హోటల్స్,రెస్టారెంట్లు ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, కిరణా , మాంసం, స్వీట్ షాపుల నిర్వాహకులు శిక్షణ తీసుకొని ధ్రువీకరణ పత్రాలు పొందాలన్నారు. వ్యాపార అభివద్ధికి వినియోగదారులకు నాణ్యమైన, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను అందించగలిగే సామర్థ్యాన్ని పెంపొందించడం మరియు హెల్త్ ఫుడ్ ఇవ్వగలిగే కెపాసిటీని పెంపొందించటమే దీని ముఖ్య ఉద్దేశ్యం అన్నారు. జిల్లా అధికారి దేవరాజు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో ప్రకారం ఫుడ్ మేకర్ శిక్షణ తీసుకోవాలని కోరారు. ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్ ప్రణీత్ మాట్లాడుతూ ఫుడ్ సేఫ్టీ శిక్షణ ద్వారా ఆహార సంబంధిత వ్యాధుల నుంచి కాపాడడంతోపాటు, కల్తీ ఆహారాన్ని గుర్తించటం, శుభ్రత, పరిశుభ్రత నైపుణ్యాన్ని తెలుసుకుంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ ట్రైనర్ కలకండ ప్రవీణ్ కుమార్, బాపట్ల శాఖ మేనేజర్ నవీన్, కిరణా మర్చంట్స్ అసోసియేషన్ కార్యదర్శి దిలీప్, ఫ్యాన్సీ అసోసియేషన్ కార్యదర్శి శ్రీనివాస్, రాధాకష్ణ, నాగేశ్వరరావు, శ్రీనివాస్, అనిల్ పాల్గొన్నారు.



కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ప్రభాకరరావు

కార్మికులకు ప్రభుత్వం చేసిందేం లేదు..

సిఐటియు నాయకులు సయ్యద్ హనీఫ్



వినతిపత్రం ఇస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పామూరు

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం వచ్చి తొమ్మిది నెలలు గడుస్తున్నా నేటికీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుచేయడంలో విఫలమైందని సిఐటియు నాయకులు సయ్యద్ హనీఫ్ విమర్శించారు. సివిల్ సప్లయ్ కార్మికులకు పెరిగిన రేట్లు, అరియర్స్ అమలు చేయటం కోసం, సివిల్ సప్లై గూడెం దగ్గర గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం కూటమి ప్రభుత్వం ప్రజలపై భారాలు మోపడం తప్ప కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు పెంచి ప్రజలపై భారాలు మోపుతోందన్నారు. చంద్రబాబు రిలయన్స్ వారికి తప్ప కార్మికులకు, రాష్ట్ర ప్రజలకు మేలు చేసే పరిస్థితి లేదని ఆరోపించారు. ప్రభుత్వ మొండి వైఖరి మార్చుకోకపోతే కార్మికులు ఐక్యమై ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. గత ప్రభుత్వం అనుసరించిన విధానాలనే ఈ ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. సివిల్ సప్లై కార్మికులకు పెరిగిన రేట్లను వెంటనే అమలు చేయాలని కోరారు. పిఎఫ్, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కోరారు. కొత్తగా సివిల్ సప్లై కార్మికులను చేర్చుకోవాలని, వారికి ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం కదలకపోతే ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్స్ తో కూడిన వినతిపత్రాన్ని కంప్యూటర్ ఆపరేటర్ కిరణ్‌కు కార్మిక నాయకులు అందజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కె మాల్యాద్రి, సివిల్ సప్లై యూనియన్ నాయకులు పి శ్రీనివాసులు, ఎం శ్రీను, వెంకట్రావు, సురేష్, నారాయణ పాల్గొన్నారు.

మొక్కుబడి సమావేశాలు..నామమాత్రపు కేటాయింపులు

సిపిఎం నగర కమిటీ కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

ఒంగోలు నగరపాలక సంస్థ సమావేశాల నిర్వహించిన తీరు, నిధుల కేటాయింపుల పట్ల సిపిఎం నగర కార్యదర్శి చీకటి శ్రీనివాసరావు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. బుధవారం నాడు ఉదయం 11 గంటలకు నిర్వహించాల్సిన కౌన్సిల్ 3 గంటలు ఆలస్యంగా రెండు గంటలకు చేపట్టడం వెనుక రాజకీయ గోప్యత ఉందన్నారు. మంత్రి, ఎమ్మెల్యే మెప్పు పొందేందుకు జాప్యం చేయడం తప్ప వేరే కారణం లేదన్నారు. ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌పై పూర్తి స్థాయి చర్చ జరగకుండా, సభ్యుల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోకుండా సమావేశం ముగించటం పట్ల ఆక్షేపణ వ్యక్తం చేశారు. కేవలం బడ్జెట్‌ను ఆమోదించుకోవడం కోసం నిర్వహించేందుకు నిర్దేశించే విధంగా రూపకల్పన చేసినట్లు విమర్శించారు. బడ్జెట్‌లో రూపొందించిన అంశాలపై వరుస క్రమంలో చర్చించకుండా, సభ్యులను చర్చలకు తావివ్వకుండా ఏకపక్షంగా కౌన్సిల్ నిర్వహించడం అనుమానాలకు తావిస్తోందన్నారు. రూ.210 కోట్లతో రూపొందించిన బడ్జెట్ ఏమాత్రం ప్రజామోదం కాదన్నారు. ప్రధానంగా, తాగునీరు, పారిశుధ్యానికి కేటాయించిన నిధులు ఏ మాత్రం సరిపోవన్నారు. శివారు ప్రాంతాల మౌలిక వసతుల అభివృద్ధి గురించి బడ్జెట్‌లో ఎటువంటి ప్రస్తావన లేకపోవడం విచారకరమన్నారు. నగర సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని నగర కమిటీ డిమాండ్ చేసింది. స్లమ్ ఏరియాల అభివృద్ధికి 40 శాతం నిధులు కేటాయించాలని, పారిశుధ్య సిబ్బందికి వేతనాలు పెంచేందుకు బడ్జెట్‌లో అదనపు నిధులు కేటాయించాలని, శివారు ప్రాంతాలలో శాశ్వత ప్రాతిపదికన పైప్ లైన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకుల నిర్మాణానికి నిధులు కేటాయించాలని కమిటీ కోరింది.

హమాలీల కూలి రేట్లు పెంచాలి

ఎంఎల్ఎస్ పాయింట్ వద్ద ధర్నా



ధర్నా చేస్తున్న హమాలీలు

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

పౌరసరఫరాల సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలకు పెరిగిన కూలి రేట్లను ఎరియర్స్‌తో సహా చెల్లించాలని హమాలీ యూనియన్ డిమాండ్ చేసింది. గురువారం నాడు హమాలీల పెండింగ్ సమస్యల పరిష్కారం కోరుతూ ఒంగోలు యంయల్‌యస్ పాయింట్ వద్ద ధర్నా చేపట్టారు. యూనియన్ జిల్లా కార్యదర్శి బత్తుల గోపాలరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు కాలం సుబ్బారావు మాట్లాడుతూ గత సంవత్సరం జనవరి ఒకటి నుండి వేతనాలు పెంచవలసి ఉందని, ప్రభుత్వం అమలు చేయడానికి తాత్సారం చేస్తోందని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే అరియర్స్‌తో సహ పెరిగిన కూలి రేట్లు ఇవ్వాలని లేనిచో మార్చి 20 తరువాత జరిగే సమ్మెకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు. సమస్యలపై ఆందోళనలకు హమాలీలందరూ సిద్ధంగా వుండాలని హమాలీలకు పిలుపునిచ్చారు. సంవత్సరాల తరబడి పిఎఫ్ సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని, ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రిటైర్డ్ అయిన కార్మికులకు, పిఎఫ్, పెన్షన్ ఇప్పించటంలో, పనిలో వుండి మరణించిన వారికి పిఎఫ్, పెన్షన్ వంటి సమస్యలు పరిష్కారం చేయటంలో పౌరసరఫరాల సంస్థ యాజమాన్యం తీవ్ర నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. సిఐటియు నగర కార్యదర్శి టి మహేష్ మాట్లాడుతూ కొత్తగా చేరిన వారికి పియఫ్ నంబర్లు ఇవ్వాల్సిన అంశాన్ని అధికారులు పట్టించుకోనందున కార్మికులకు రావలసిన ఇతర సౌకర్యాలు అందలేదని విమర్శించారు. అనంతరం డిటికి వినతిపత్రం అందించారు. కార్యక్రమంలో హమాలీలు సంజీవయ్య, వెంకట్రావు, చంద్ర, సుబ్బారావు, శ్రీనివాస్, ఏసురత్నం తదితరులు పాల్గొన్నారు.

బాలల హక్కుల బాధ్యత గురువులదే..

- ప్రతి పాఠశాలలో ఫిర్యాదుల బాక్సు తప్పనిసరి
- ఫీజుల వివరాలు నోటీసు బోర్డులో ఉంచాలి
- అధికారులకు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు పద్మావతి ఆదేశం



మాట్లాడుతున్న పద్మావతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నేటి బాలలే రేపటి పౌరులని, వారిని ప్రపంచానికి మానవ వనరులుగా తీర్చిదిద్ది మానవాళికి అందించే క్రమంలో బాలల హక్కులను పరిరక్షించే ప్రధాన భూమిక ఉపాధ్యాయులదేనని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి పేర్కొన్నారు. గురువారం స్థానిక ఎన్టీఆర్ కళాక్షేత్రంలో జిల్లాస్థాయి ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో బాలల హక్కులు పరిరక్షణ అమలు జరుగుతున్న తీరుపై ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి డిఇఒ ఎ.కిరణ్ కుమార్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బత్తుల పద్మావతి మాట్లాడుతూ పిల్లలపై మొబైల్ ప్రభావాన్ని తగ్గించేందుకు కృషి చేయాలని సూచించారు. పిల్లలను ఒత్తిడి గురి చేయకుండా చదువుతోపాటు క్రీడలు నాయకత్వ లక్షణాలు సజనాత్మకత పెంపొందించే విధంగా తయారు చేయాలన్నారు. మార్కుల విషయమే కాక మరి ఇతర విషయాల్లో పిల్లలను ఇతరులతో సరిపోల్చకుండా కేవలం వారి వ్యక్తిగత సామర్థ్యాలు మేరకు రాణించే విధంగా తీర్చిదిద్దాలన్నారు. చదవంటే కేవలం డాక్టర్, ఇంజనీర్ మాత్రమే కాదని, అనేక రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయని చిన్న వయసులోనే పిల్లలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి పాఠశాలలోనూ ప్రైవేట్ పాఠశాలలో ఫిర్యాదు బాక్సులను అలంకార ప్రాయంగా కాకుండా పిల్లలందరికీ తెలిసే విధంగా బహిరంగంగా ఉంచాలన్నారు. ప్రస్తుత సమాజంలో మాదక ద్రవ్యాలు, మొబైల్ ప్రభావం పిల్లలపై అధికంగా ఉంటుందని, దీంతో బాలికలపై అత్యాచారాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. ప్రతి పాఠశాలలోనూ తప్పనిసరిగా ప్రహరీ క్లబ్ ఏర్పాటు చేయడమే కాకుండా ఆచరణాత్మకంగా అమలుపరచాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో ఫీజుల వివరాలను నోటీస్ బోర్డ్‌లో ఉంచాలని, పిల్లలకు చట్టాలపై అవగాహన కల్పించాలని సూచించారు. సిసి కెమెరాలు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. పిల్లల సమస్యల పరిష్కారానికి టోల్ ఫ్రీ నెంబర్ 1098, 100, 112 నెంబర్లు ప్రతీ తరగతి గదిలో ఉండేలా చూడాలన్నారు. ప్రైవేట్ పాఠశాలలో యాజమాన్యాల స్థాయిలో ఫిర్యాదులు అందిన వెంటనే పరిష్కరించుకోవాలని, పరిష్కారం కానివి, ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారికి 25 శాతం సీట్లు కేటాయించారా, లేదా.? అనే విషయాన్ని ప్రశ్నించి తగిన వివరాలు అందజేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో ఆహార విషయంలో మధ్యాహ్న భోజన పథకంలో పౌష్టికాహారం ఉండే విధంగా చూడాలని, తాగునీరు విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో కొడిగేతలు, దిద్దివేతలు ఉండకుండా సరైన విధంగా రికార్డులు నిర్వహించాలని ఆదేశించారు. గురుకుల పాఠశాలలో, హాస్టల్స్‌లో ఉండే పిల్లలకు తగిన రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. రాత్రిపూట విష కీటకాలు సంచారం ఉన్న ప్రదేశాల్లో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని ఆదేశించారు. రానున్న నెల రోజుల లోపల ఫీజులు వివరాలు తెలిపే విధంగా నోటీస్ బోర్డులు బహిరంగంగా ప్రదర్శించాలని నిబంధనలు ఉల్లంఘించిన వారికి నోటీసులు జారీ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్ రద్దు చేస్తామని హెచ్చరించారు. పదోతరగతి, ఇంటర్ పరీక్షలకు హాజరయ్యే పిల్లలకు హాల్ టికెట్లు నిర్దిష్ట సమయంలో అందజేయాలని ఆదేశించారు. బాలల సంక్షేమ మండలి సభ్యురాలు నీలిమ, వంశీ లత, ఐసిడిఎస్ పీడీ హేమ సుజన్, బాలల సంరక్షణ విభాగ అధికారి దినేష్ కుమార్, పాల్గొన్నారు.



లబ్ధిదారులను విచారిస్తున్న ఈడీ వెంకటేశ్వరరావు

లబ్ధిదారుల ఎంపికకు క్షేత్రస్థాయి పరిశీలన

ప్రజాశక్తి-ఒంగోలు సిటీ

బీసీ కార్పొరేషన్ రుణాలకు సంబంధించి లబ్ధిదారులను ఎంపిక చేసే ప్రక్రియ మొదలయింది. ఆన్లైన్ దరఖాస్తులకు 15వ తేదీతో గడువు ముగియగా 16 నుంచి 19 వరకు వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తయింది. అర్హులైన వారిని గుర్తించేందుకు గురువారం నుండి క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ ప్రక్రియను చేపట్టారు. బిసి కార్పొరేషన్ సహకార సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు క్షేత్రస్థాయిలో బ్యాంకు అధికారులు, మండల పరిషత్ అధికారులతో కంభం, బేస్తవారిపేట మండలాల్లో వెరిఫికేషన్ కు శ్రీకారం చుట్టారు. నిర్దేశించిన గడువు లోగా ఈ ప్రక్రియను పూర్తిచేయాలని సిబ్బందికి ఈడి పలు సూచనలు చేశారు.

పిడిఎస్‌యు ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్నా విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో విఫలం అయిందని పిడిఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎల్.రాజ శేఖర్ విమర్శించారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని పిడిఎస్‌యు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో మేరకు గురువారం కలెక్టరేట్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద విద్యార్థులతో కలిసి ధర్నా చేపట్టారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు శ్యాం, నాయకులు వెంకటేష్, ఎలీషా, మానస పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఎడ్యుకేషన్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వరరెడ్డి

పదోతరగతి పరీక్షలను

పారదర్శకంగా నిర్వహించాలి

ఎడ్యుకేషన్ రీజనల్ జాయింట్ డైరెక్టర్ లింగేశ్వరరెడ్డి

ప్రజాశక్తి-చీరాల

జిల్లాలో పదోతరగతి పరీక్షల నిర్వహణకు పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని, ఎక్కడ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మాస్ కాపీయింగ్‌కు లేకుండా పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ జాగ్రత్తలు తీసుకోవాలని ఆర్‌జెడి బి.లింగేశ్వరరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం పదోతరగతి పరీక్షల నిర్వహణ ఏర్పాట్లపై స్థానిక విఆర్ఎస్ అండ్ వై ఆర్ ఎన్ కళాశాలలోని సమావేశ హాలులో పరీక్ష కేంద్రాల చీఫ్‌లు, డిపార్ట్మెంట్ అధికారులు, రూట్ ఆఫీసర్లు, కస్టోడియన్లకు ఒక్కరోజు శిక్షణా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో మార్చి 17 నుండి 31 వరకు జరగనున్న పదవ తరగతి పరీక్షలను ప్రశాంత వాతావరణంలో ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా పకడ్బందీగా నిర్వహించాలన్నారు. పరీక్షా పత్రాలు భద్రపరిచే కేంద్రంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. రెగ్యులర్, ప్రైవేటు కలిపి జిల్లాలో 103 కేంద్రాల్లో 16361మంది మంది విద్యార్థులు హాజరు కానున్నారని తెలిపారు. విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా ఈ పరీక్షలు కట్టుదిట్టంగా, ఎక్కడా కాపీ జరగకుండా నిర్వహించాలని తెలిపారు. ప్రతి కేంద్రానికీ ఒక చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టమెంటల్ అధికారిని నియమించామన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశామన్నారు. అన్ని కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని, జెరాక్స్ కేంద్రాలను, నెట్ సెంటర్లను మూసివేయాలని తెలిపారు. పది రూట్‌లను ఏర్పాటు చేసి రూట్ ఆఫీసర్లను నియమించామన్నారు. పరీక్షా కేంద్రాలలో నిరంతర విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద, స్పాట్ వాల్యూయేషన్ కేంద్రం వద్ద మెడికల్ క్యాంపు లను నిర్వహించి అత్యవసర మందులను సిద్ధం చేయాలన్నారు. పరీక్షా కేంద్రాలన్నీ సెల్ ఫోన్ రహిత ప్రాంతాలుగా ప్రకటించామని, చీఫ్‌తో సహ ఎవరి వద్ద సెల్ ఫోన్ ఉండడానికి వీలు లేదన్నారు. సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ పురుషోత్తం, ఉప విద్యాశాఖ అధికారులు గంగాధరరావు, సురేష్, అసిస్టెంట్ కమిషనర్ ఫర్ ఎగ్జామ్స్ డి.ప్రసాదరావు, శ్రీనివాస్, చీరాల మండల విద్యాశాఖ అధికారి పి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

పట్టణంలో ఆక్రమణలపై ఎమ్మెల్యే ఉగ్ర ఆగ్రహం

• ఆక్రమణలపై ఉపేక్షించవద్దని ఆదేశం • రాజకీయాలకు అతీతంగా పథకాలు అమలు చేయాలి • నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు • సచివాలయ సిబ్బందితో సమీక్ష

ప్రజాశక్తి - కనిగిరి

ఆక్రమణలపై శాసన సభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆక్రమణలపై చర్యలు తీసుకుంటూనే అభివృద్ధిపై దృష్టిపెట్టాలని అధికారులకు సూచించారు. పట్టణంలోని అమరావతి గ్రౌండ్లో మున్సిపాలిటీ పరిధిలోని సచివాలయాల సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలతో వచ్చే ప్రజలకు పరిష్కార మార్గం చూపేలా సచివాలయ వ్యవహరించకుండా నిర్లక్ష్యంగా వహిస్తే తాను స్పందించాల్సి వస్తుందని హెచ్చరించారు. పట్టణంలో ఆక్రమణలను ఉపేక్షించవద్దని చెప్పారు. ఈనెలాఖరులోపు ఆక్రమణలు గుర్తించి అధికారులకు తెలియజేయాలని సూచించారు. నిబంధనల మేరకు లే అవుట్లు వేసుకునేలా చూడాలని చెప్పారు. లేఔట్లలో రోడ్లు, డ్రైనేజీలు, లైట్లు వంటి కనీస సౌకర్యాలు ఉండేలా రియల్ వ్యాపారులకు అవగాహన కల్పించాలని చెప్పారు. పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులను


సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి

తిప్పుకోకుండా పొజిషన్ సర్టిఫికెట్లు ఇవ్వాలని అన్నారు. రోడ్లపై బస్సులు ఆగటం వలన ట్రాఫిక్ సమస్య వస్తుందని అన్నారు. అలా లేకుండా చూడాలని తెలిపారు. అనుమతి లేకుండా ఫ్లెక్సీలు వేయకుండా చర్యలు చేపట్టాలని, ఎంతటి వారివైనా తొలగించాలని సూచించారు. ఈ ఆరు నెలల కాలంలో ఫ్లెక్సీల ఏర్పాటు ద్వారా మున్సిపాలిటీకి రూ 2.25 లక్షల ఆదాయం రావడం అభివృద్ధికి ఎంతగానో ఉపయోగ పడుతుందని అన్నారు. కళాశాల, పాఠశాలలు పరిశీలిస్తూ విద్యార్థులకు సమస్యలు లేకుండా చూడాలని అన్నారు. విధులు సక్రమంగా నిర్వర్తించాలని, అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు చేర్చాలని సూచించారు. కొత్తగా పెన్షన్లను మంజూరు చేసే అవకాశం వచ్చిందని, అనర్హులకు పెన్షన్లు, పథకాలు అందజేస్తే ఉద్యోగాలకు ఎసరు వస్తుందని, వదిలిపెట్టే ప్రసక్తి లేదని హెచ్చరించారు. విధులు సక్రమంగా నిర్వహించలేని వాళ్ళు సెలవు పెట్టుకుని వెళ్లిపోవాలని సూచించారు. అభివృద్ధి కోసం తాను పనిచేస్తున్నానని, అందుకు అనుగుణంగా అధికారులు పనిచేయాలని పేర్కొన్నారు. సమీక్ష సమావేశంకు రానివారికి నోటీసులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని సూచించారు. సమావేశంలో తహశీల్దారు ఎవి రవిశంకర్, కమిషనర్ డానియల్ జోసెఫ్, మేనేజర్ ప్రసాద్, టౌన్ ప్లానింగ్ సెక్రటరీ సువర్ణ కుమార్, ఎఇ కోటేశ్వరరావు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.


పనులను పర్యవేక్షిస్తున్న డిఎల్‌పిఓ హనుమంతరావు

కొనకనమిట్లలో పారిశుధ్య పనులు

'ప్రజాశక్తి' వార్తకు స్పందన

ప్రజాశక్తి-కొనకనమిట్ల

ఈనెల 17న 'సమస్యల వలయంలో కొనకనమిట్ల' అనే శీర్షికతో ప్రజాశక్తిలో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. మండల కేంద్రంలో పారిశుధ్య పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. కనిగిరి డిఎల్‌పిఓ హనుమంతరావు పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎస్ లక్ష్మి తిరుపతమ్మ, ఇఓఆర్‌డి శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసులు, ఏఎన్ఎం భాగ్యలక్ష్మి ఉన్నారు.


బ్యాంకర్లతో మాట్లాడుతున్న ఎంపిడిఓ, ఇఓఆర్‌డి

బ్యాంకర్లు సహకరించాలి

ప్రజాశక్తి-దర్శి

బిసి కార్పొరేషన్ రుణాల కోసం బ్యాంకర్లు సహకరించాలని ఎంపిడిఓ ఎల్ కృష్ణమూర్తి అన్నారు. స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో బిసి కార్పొరేషన్ జిల్లా కార్యాలయం జూనియర్ అసిస్టెంట్ యు ప్రభావతి ఆధ్వర్యంలో రుణాల గురించి బ్యాంకర్లతో సమీక్ష సమావేశం గురువారం నిర్వహించారు. దరఖాస్తులు చేసుకున్నట్లు వారికి బ్యాంకర్లు రుణాలు అందించాలని ఏ సుధాకరరావు తెలిపారు. కార్యక్రమంలో ఎన్‌ఎపి ఎఇ చైతన్య, బ్యాంకు మేనేజర్లు, సిబ్బంది పాల్గొన్నారు.


సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న హెచ్‌ఎం గురుప్రసాద్

విద్యార్థులకు సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో గురువారం జరిగిన అసెస్మెంట్ మ్యాథ్స్ పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన 174 మందిలో 74 మంది విద్యార్థులకు హెచ్‌ఎం గురుప్రసాద్ సర్టిఫికెట్లను అందజేశారు. విద్యార్థులు గణితంలో బాగా చదివి నూటికి నూరు మార్కులు సాధించగలిగితే 10వ తరగతి పరీక్షల్లో అత్యధికంగా ర్యాంకులు సాధించవచ్చన్నారు. పిఇటి అంజిరెడ్డి పాల్గొన్నారు.


స్థలాన్ని పరిశీలిస్తున్న ఎంపిడిఒ శివకుమార్

ఆర్‌ఓ ప్లాంట్‌కు స్థల పరిశీలన

ప్రజాశక్తి - చీరాల

మండలంలోని వాడరేవులో మంజూరైన ఆర్‌ఓ ప్లాంట్ల నిర్మాణానికి ఎంపిడిఒ శివసుబ్రమణ్యం ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులతో కలిసి స్థలాన్ని పరిశీలించారు. ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య ఆదేశాలతో ఆర్వో ప్లాంట్లను మంజూరు చేశారు. ఆయన వెంట ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, పంచాయతీ కార్యదర్శి కోటా నాగయ్య, టిడిపి నాయకులు పిక్కి నారాయణ ఉన్నారు.

భూ రీసర్వేను పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

భూముల రీ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కనిగిరి ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి అన్నారు. మండలంలోని కొండబోయినపల్లి గ్రామంలో జరుగుతున్న రీ సర్వేను ఆయన పరిశీలించారు. సర్వేలో ఎలాంటి అవకతవకలు జరగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఈ సర్వే విషయంలో ఎలాంటి వివాదాస్పద సమస్యలు రాకుండా చూడాలన్నారు. అనంతరం రేగులచెలుక గ్రామంలో సర్వేనెంబర్ 41/2 లో ఆక్రమణకు గురైన పొలాలకు వెళ్లే బండ్ల దారిని పరిశీలించారు. ఈ విషయంపై పరిసర ప్రాంత రైతులతో చర్చించారు. సిఎస్ పురంలోని సర్వేనెంబర్ 126/3లో వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా భూ ఆక్రములకు పాల్పడినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని


వివాదాస్పద స్థలాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఓ కేశవర్ధన్‌రెడ్డి

హెచ్చరించారు. అర్హత కలిగిన రైతులందరికీ తగు న్యాయం చేయాలని సిబ్బందికి సూచించారు. ఆయన వెంట తహశీల్దార్ మంజునాథరెడ్డి, సిఎస్ పురం, రేగులచిలక విఆర్‌ఓలు బ్రహ్మానందరెడ్డి, షరీఫ్, మండల సర్వేయర్ బ్రహ్మానందరెడ్డి పాల్గొన్నారు.

భక్తులకు సౌకర్యాలు కల్పించాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

మహాశివరాత్రికి జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలైన భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయాలకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో జాగ్రత్తలు పాటించాలని దేవాదాయ శాఖ ఎసి ఎం పానకాలరావు సూచించారు. మండలంలో భైరవకోన, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయాలను ఆయన సందర్శించారు. దేవాలయాల్లో మహాశివరాత్రి ఏర్పాట్లను పరిశీలించారు. ఆయన వెంట దేవాదాయ శాఖ సూపరిండెంట్ శ్రీధర్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఇఓలు వంశీకృష్ణారెడ్డి, గిరిరాజు నరసింహబాబు, ఆలయ వ్యవస్థాపక ధర్మకర్తకొమ్మినేని ఆదినారాయణ పాల్గొన్నారు.

సిఎస్ పురం రూరల్ : ప్రముఖ పుణ్యక్షేత్రమైన మెట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో మహా శివరాత్రి ఉత్సవాలు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా స్వామివారి 67వ సప్తాహ్నిక ఉత్సవాలు ఈనెల 26 వరకు నిర్వహిస్తున్నారు. ఈఓ గిరిరాజు నరసింహ బాబు భక్తులకు వసతి సౌకర్యాలు సమకూర్చారు.


భైరవకోనలో దేవాదాయ శాఖ ఎసి ఎం పానకాలరావు

రేపల్లె : ఈ నెల 26న మహాశివరాత్రి సందర్భంగా అరవపల్లి గ్రామంలో నిర్వహించే తిరునాళ్లకు వచ్చే భక్తులకు అసౌకర్యం కలుగు కుండా అధికారులు గురువారం చర్యలు చేపట్టారు. కమిషనర్ కె సాంబశివరావు ఆదేశాల మేరకు జెసిబి, ట్రాక్టర్ల ద్వారా రోడ్డుకి ఇరువైపులా ఉన్న చెత్తాచెదారాన్ని బయట ప్రాంతానికి తరలించారు. కార్యక్రమంలో ఆకురాతి రామచంద్రరావు, సురేంద్ర కుమార్ పాల్గొన్నారు.

కారు ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

ప్రజాశక్తి - పామూరు

కారు ప్రమాదంలోలో బైకుపై వస్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన నుచ్చుపోత సమీపంలోని పెట్రోల్ బంక్ వద్ద గురువారం చోటు చేసుకుంది. మండలంలోని ఎల్‌ఎన్ పురం గ్రామానికి చెందిన వేముల నివాస్ (44) నుచ్చుపోద గ్రామం నుండి పామూరుకి వస్తుండగా ఎపి 39 ఎల్‌డబ్ల్యూ 9999 గల ఫార్చునర్ వాహనం ఢీ కొట్టింది. వేముల నివాస్ అక్కడికక్కడే మృతిచెందగా వాహనం వేగంతో వచ్చి కరెంటు స్తంభం ఢీ కొని దొర్లుకుంటూ పొలాల్లోకి పల్టీలు కొట్టింది. మృతునికి భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. సమాచారం మేరకు సీఐ భీమా నాయక్, ఎస్ఐ కిషోర్ బాబు సంఘటన


బోల్తాపడ్డ కారు, మృతి చెందిన వేముల శ్రీనివాస్ (40)

స్థలానికి వెళ్లి పరిశీలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.


శ్రద్ధాంజలి ఘటిస్తున్న బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి

వెంకటరెడ్డికి బూచేపల్లి నివాళి

ప్రజాశక్తి-దర్శి

మండలంలోని పాపిరెడ్డిపాలెం గ్రామంలో విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ముచ్చుమారి సుబ్బులు కుమారుడు వెంకటరెడ్డి మృతదేహానికి శాసనసభ్యులు, వైసిపి జిల్లా అధ్యక్షుడు బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి పూల మల వేసి నివాళులు అర్పించారు. ఆయన వెంట సర్పంచి ముచ్చుమారి వెంకటరెడ్డి, వైస్ ఎంపిపి సోము దుర్గారెడ్డి, అప్పిరెడ్డి ఉన్నారు.

సీఎం సహాయనిది చెక్కు అందజేత

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలు మండలం , ఐలవరం గ్రామానికి చెందిన సలగల బసవమ్మ అనారోగ్యంతో బాధపడుతున్నారు . ఈమెకు సర్జరీకి అవసరమైన వైద్య ఖర్చుల నిమిత్తం లెటర్ అఫ్ క్రెడిట్ చికిత్స కోసం బిల్ ని వేమూరు నియోజక వర్గ శాసన సభ్యులు నక్కా ఆనంద బాబు రిఫరెన్స్ లెటర్ ద్వారా సిఎంఆర్ఎఫ్ కార్యాలయానికి పంపించారు. కాగా ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి ఎల్ఒసి రూపం లో రూ.2,04,379 మంజూరు అయ్యాయి. ఈ మంజూరు అయిన మొత్తాన్ని సలగల బసవమ్మ కుటుంబ సభ్యులకు ఎల్ఒసి రూపం లో మాజీ మంత్రి మరియు వేమూరు నియోజక వర్గ శాసనసభ్యులు నక్కా ఆనంద బాబు గురువారం అందజేశారు.



రైతులతో మాట్లాడుతున్న తాళ్లూరు ఎఓ ప్రసాదరావు

విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి

ప్రజాశక్తి-తాళ్ళూరు

మండలంలోని తోటవెంగన్నపాలెం, దోసకాయలపాడు గ్రామాల్లోని రైతులతో వ్యవసాయ అధికారి బి ప్రసాదరావు సమావేశం అయ్యారు. అన్నదాతల సంక్షేమం కోసమే ఫార్మర్ రిజిస్ట్రీ చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ రంగాన్ని పూర్తిగా ఆధునీకరించేందుకు విశిష్ట గుర్తింపు సంఖ్య ఇస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో విఎఎ ఎం భార్గవి, రైతులు పాల్గొన్నారు.

మెరుగైన బోధనే లక్ష్యం

ప్రజాశక్తి - రేపల్లె

విద్యార్థులకు మెరుగైన బోధనను అందించటమే జ్ఞానజ్యోతి లక్ష్యమని ఎఫ్ఎల్ఎన్ కోర్డినేటర్ సుభాని తెలిపారు. అంగన్‌వాడీలకు నిర్వహిస్తున్న జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాన్ని సుభాని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారుల సమగ్ర అభివద్ధి కోసమే జ్ఞాన జ్యోతి శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని పిల్లలకు ఆటపాటలతో విద్యను నేర్పే విధానం లో మెళకువలను ఈ శిక్షణ ద్వారా అందిస్తారని తెలిపారు. అభ్యాసన నైపుణ్యాలు పెంపొందిస్తారన్నారు. పిల్లలలో నైతిక శారీరక మానసిక భావోద్వేగ అభివద్ధి పెంపొందించాలని అంగన్‌వాడీలకు సూచించారు. ఈ శిక్షణ మరింత గుణాత్మక విద్యాభివద్ధికి దోహదం చేస్తుందన్నారు. శరీరకాభివద్ధిలో స్థూల కాండరాల అభివద్ధి కత్యాలు, సూక్ష్మ కాండరాలయి అభివద్ధి కత్యాలు, భాషాభివద్ధిలో కథలు చెప్పటం, సంభాషణ కత్యంపై అంగన్‌వాడీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ ఎం సుచిత్ర, ఎస్‌జిటి సురేష్, ప్రభాకర్, సూపర్ వైజర్లు శివ జ్యోతి, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

భట్టిప్రోలు : అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులు శారీరక భాష మేధో పరివర్తన సాధించాలని అమతులూరు సిడిపిఒ జి. విజయలక్ష్మి తెలిపారు. 120 రోజుల జ్ఞానజ్యోతి శిక్షణా కార్యక్రమంలో భాగంగా మూడో రోజూ శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ అంగన్‌వాడీలకు ఆరు రోజుల పాటు జ్ఞాన జ్యోతి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లల ఎదుగుదలకు అవసరమైన పౌష్టికాహారం, భాష పట్ల అవగాహన కల్పించడంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సిడిపిఒ విజయరాణి, సూపర్‌వైజర్ సంపూర్ణ, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మాచర్ల మోహనరావు, అంగన్‌వాడీలు తదిరులు పాల్గొన్నారు.



రేపల్లెలో మాట్లాడుతున్న సుభాని

కొల్లూరు : జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణలో భాగంగా అంగన్‌వాడీలకు మూడో రోజు గురువారం శారీరక అభివద్ధి, భాషాభివద్ధి, మేధావివద్ధిపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు వినూత్న రీతిలో ప్రదర్శనలు నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ విజయలక్ష్మి మాట్లాడుతూ సంక్షేమ శాఖ సర్వ శిక్ష అభియాన్, పాఠశాల విద్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమంలో అంగనవాడీలు అనేక రకాల నూతన అంశాలను గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీలు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంగులూరు : అంగన్‌వాడీలకు నిర్వహిస్తున్న 120 రోజుల జ్ఞాన జ్యోతి తొలి బ్యాచ్ శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసింది. ముగింపు కార్యక్రమంలో ఎంఇఒ ఎ. నాగభూషణం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఇఒ మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని, బోధనా పద్ధతుల్లో మార్పులు చేసుకోవాలన్నారు. నూతన పద్ధతులపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సర్లు. ప్రతాప్, సుబ్బారావు, సూపర్ వైజర్ పద్మజ, అంగన్‌వాడీలు తదితరులు పాల్గొన్నారు.

వేటపాలెం : జ్ఞాన జ్యోతి 120 రోజుల కోర్సు సర్టిఫికెట్ కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీలకు ప్రీ స్కూలు పిల్లలు పుట్టిన రోజు వేడుకలు, సాంస్కృతిక కార్యక్రమాలను ఎలా నేర్చుకుంటారు అనే అంశంపై అవగాహన కల్పించారు. విద్య నేర్చుకునేటప్పుడు పిల్లలో ఐదు రకాల అభివద్ధిని గురించి శిక్షకులు వి శ్యాంబాబు, సూపర్ వైజర్ పుష్పవల్లి, లీలావతి వివరించారు. శారీరిక భాష, సజనాత్మకత, భావోద్వేగం, సాంఘిక అనే ఐదు అంశాల ద్వారా పిల్లలకు మెరుగైన విద్యనందించవచ్చు తెలిపారు. మూడు నుంచి ఆరు సంవత్సరాల వారికి విద్యను ఎలా బోధించాలనే అంశం గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

పర్చూరు.: పిల్లలను మానసికంగా, శారీరకంగా బలోపేతం చేయాలని సిడిపిఒ సుభద్ర తెలిపారు. 120 రోజుల జ్ఞాన జ్యోతి శిక్షణలో భాగంగా మూడో రోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఒ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పిల్లలను భాషా, సాంఘిక , సాంస్కృతిక అభివద్ధి ద్వారా శారీరకంగా, మానసికంగా బలోపేతం చేయవచ్చని తెలిపారు. తద్వారా పిల్లల్లో సమగ్ర అభివద్ధి జరుగుతుందన్నారు. అభ్యసనం బాగా జరిగితే పిల్లల్లో నైపుణ్యాలు అభివద్ధి చెందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌పిలు బి. చింపారెడ్డి, సూపర్ వైజర్ అన్నపూర్ణ అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

కారంచేడు: జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణలో భాగంగా అంగన్‌వాడీలకు మూడో రోజు గురువారం శారీరక అభివద్ధి, భాషాభివద్ధి, మేధావివద్ధిపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీలు కత్యాలు చేసి చూపించారు. ఈ కార్యక్రమాన్ని సిడిపిఒ తిరుమల శెట్టి ఝాన్సీ పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌పిలు బాబూరావు, రేణుకదేవి, డి.హిమబిందు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.



ప్రారంభానికి సిద్ధమైన ఆలయం

23న రేణుకమ్మ, పోతురాజు విగ్రహ ప్రతిష్ట

ప్రజాశక్తి - పంగులూరు

పంగులూరు గ్రామంలో రాయిని వారి దేవర రేణుకమ్మ తల్లి అమ్మవారి ఆలయాన్ని రూ.60 లక్షలతో సర్వాంగ సుందరంగా నిర్మించారు. ఈ ఆలయంలో రేణుకమ్మ ,పోతురాజు, శిఖర ప్రతిష్ట ఈనెల 23న ఉదయం 10.30 గంటలకు జరుగునుంది. ప్రముఖ వేత పండితులు వేముల శ్రీహరి చౌదరి వారి రుత్విక్ బృందం ఈ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనుంది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టనున్నారు. ఇందుకు సంబంధించిన ఏర్పాట్లకు రాయిని వంశస్తులు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా రామాపురం చేరుకున్న రాయిని వంశస్తులు గురువారం సముద్ర స్నానాలు నిర్వహించారు. అమ్మవారి ప్రతిమ ,ఇతర ఆభరణాలను శుద్ధి చేసి ఆచారంతో కూడిన పూజా కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. రాత్రివేళ పొలిమేర నుంచి మేళ తాళాలతో అమ్మవారిని ఊరేగిస్తూ గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాయిని వంశస్తులు, వారి బంధువులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభాకర్‌రావుకు ఘన నివాళి

ప్రజాశక్తి - రేపల్లె

గార్డ్, షిఫార్డ్ స్వచ్ఛంద సంస్థల కోఆర్డినేటర్, రెడ్ క్రాస్ కోశాధికారి, సమాజ సేవకుడు అడుసుమల్లి ప్రభాకర్ రావు మృతి తీరని లోటని రేపల్లె రెడ్ క్రాస్ సబ్ డిస్టిక్ బ్రాంచి చైర్మన్, బాపట్ల జిల్లా రెడ్ క్రాస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ వసంతం వీర రాఘవయ్య తెలిపారు. ప్రభాకర్ రావు స్మంసరణ సభ ఆయన నివాసం వద్ద గురువారం నిర్వహించారు.ఈ ఈ సందర్భంగా ప్రభాకర్‌రావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం డాక్టర్ వీరరాఘవయ్య మాట్లాడుతూ ప్రభాకర్ రావు జ్ఞాపకార్థం ప్రతి ఏడాది ప్రభాకర్ రావు సోదరి లక్ష్మీ ప్రసన్న సాహిత్య పురస్కార అవార్డును ప్రభాకర్ రావు పేరిట ఇవ్వనున్నట్లు తెలిపారు. రేపల్లె ప్రభుత్వ వైద్యశాల ఆవరణలోని రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ భవనంలో ఒక గదికి ప్రభాకర్ రావు పేరు పెడుతున్నట్లు ఆయన ప్రకటించారు. నివాళులర్పించిన వారిలో రెడ్ క్రాస్ జాయింట్ సెక్రెటరీ ఎస్‌కె. కరీముల్లా హైకోర్టు న్యాయవాది సిల్వేరి శ్రీశైల, గాంధేయ గ్రామీణ అభివద్ధి సంస్థ కోఆర్డినేటర్ సుధాకర్, రేపల్లె బార్ అసోసియేషన్ న్యాయవాది దారం సాంబశివరావు, ప్రెస్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వాగోలు బాబురావు, శ్రీనివాసరావు, విశ్రాంత డ్రైనేజీ ఉద్యోగి, గాయకుడు కన్నా నటరాజ్ తదితరులు ఉన్నారు.



నివాళులర్పిస్తున్న నాయకులు

పంటల్లో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

ప్రజాశక్తి-పర్చూరు

పంటల సాగులో రైతులు సమగ్ర సస్యరక్షణ చర్యలు చేపట్టాలని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం ప్లాంట్ ప్రొడక్షన్ అధికారి డాక్టర్ కొల్లా వీరయ్య చౌదరి తెలిపారు. స్థానిక మార్కెట్ యార్డ్ ఆవరణలో రైతులు, పురుగు మందుల డీలర్లకు రెండు రోజుల పాటు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా వీరయ్య చౌదరి మాట్లాడుతూ రైతులు వేసవి దుక్కులు దున్నాలన్నారు. మిత్ర పురుగులు సంరక్షించు కోవాలన్నారు. పంటలు సాగు చేసే సమయంలో విత్తన శుద్ధి చేసుకోవాలలన్నారు. పురుగులను గుర్తించటానికి పంటల్లో జిగురు అట్టలు పెట్టాలన్నారు. భూసారాన్ని పెంచుకోటానికి పచ్చిరొట్ట విత్తనాలైన జీలుగ, జనుము, పిల్లిపెసర సాగు చేయాలన్నారు. బాపట్ల రీసెర్చ్ సెంటర్ ప్రిన్సిపల్ సైంటిస్ట్ డాక్టర్ మధు వాణి మాట్లాడుతూ నేల స్వభావం, నేల రకాలు గురించి వివరించారు. భూసార పరీక్షలు చేయుంచు కొని ఎరువులు సమతుల్యంగా వినియోగించుకోవాలన్నారు. .బాపట్ల జిల్లా వనరుల కేంద్రం ఎడిఎ రత్నకుమారి మాట్లాడుతూ శనగ పంటలో వచ్చు పురుగులు, తెగుళ్ల నివారణ గురించి వివరించారు, అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ అధికారి ప్రేమ రంజితం మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులకు బదులుగా లిక్విడ్ ఎరువులను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో విశ్రాంత సైంటిస్ట్ రామారావు ఏడీఏ మోహన్ రావు , ఏవో రామ్మోహన్ రెడ్డి, రైతులు, ఎరువులు, పురుగు మందుల డీలర్లు , వ్యవసాయ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

23న ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి -పర్చూరు

పర్చూరులోని రోటరీ భవన్‌లో ఈనెల 23న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు పర్చూరు రోటరీ క్లబ్ అధ్యక్షుడు తోకల కష్ణమోహన్ తెలిపారు. దేవరపల్లికి చెందిన తోకల తరుణ్, పర్చూరుకు చెందిన కోటా శ్రీనివాసరావు, ప్రసన్న దంపతుల ఆర్థిక సహకారంతో ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కాటూరి మెడికల్ కాలేజి అండ్ హాస్పిటల్ వైద్య బందం ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వైద్యశిబిరంలో గుండె, ఊపిరితిత్తులు, గొంతు, చెవి, ముక్కు, కళ్లు, చర్మ వ్యాధులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని తెలిపారు. మండల ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

పంచాయతీ కార్యదర్శుల సమావేశం

ప్రజాశక్తి- పర్చూరు

మండల పరిధిలోని నూతలపాడులోనున్న ఘన వ్యర్థాల నిర్వహణ కేంద్రంలో పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎల్‌పిఒ మాట్లాడుతూ ఘన వ్యర్థాలను సేకరించి సమర్థవంతంగా వర్మి కంపోస్టు తయారు చేయాలన్నారు. కేంద్రాల నిర్వహణ పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. కేంద్రాలను ఈనెల 28వ తేదీలోపు అందుబాటులోకి తేవాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఇంటి పన్ను బకాయిలు నూరు శాతం వసూలు చేయాలన్నారు. ప్రభుత్వ సర్వేలన్నీ సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఇఒపిఆర్‌డి కె.సత్యనారాయణ, కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

దుకాణాల్లో తనిఖీ

ప్రజాశక్తి - బాపట్ల

ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని శానిటరీ ఇన్‌స్పెక్టర్ డి. శ్రీనివాసరావు హెచ్చరించారు. బాపట్ల పట్టణంలోని ఫాన్సీ దుకాణాలు, హోటళ్ల, ,రెస్టారెంట్లు, బేకరీ షాపుల్లో గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు విక్రయాలు, వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలన్నారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు స్థానంలో గుడ్డ సంచులను ఉపయోగించాలని సూచించారు. పట్టణ ప్రజలు కూడా ప్లాస్టిక్ సంచులను స్వచందంగా నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించి పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలన్నారు. ఈ తనిఖీల్లో మున్సిపల్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పన్నుల వసూలు వేగవంతం : డిపిఒ

ప్రజాశక్తి- యద్దనపూడి

ఇంటి పన్నులు వసూలు వేగవంతం చేయాలని డిపిఒ కుమారస్వామి చెప్పారు. డిపిఒ అధ్యక్షతన పంచాయతీ కార్య దర్శులతో గురువారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిపిఒ మాట్లాడుతూ ఇంటి పన్నులు, ఇతర పన్నులు వసూలు పై , సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ నిర్వహణపై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ఎండిపిఒ లక్ష్మీనారాయణ, ఇఒపిఆర్‌డి కష్ణ, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

సబ్ ప్లాన్ రుణాలు మంజూరు

ప్రజాశక్తి- కారంచేడు

మండల పరిధిలోనికొడవలి వారి పాలెంలో ఎస్‌సి, ఎస్‌టి రుణ పథకంలో భాగంగా గురువారం గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎపిఎం మోహనరావు మాట్లాడుతూ గ్రామంలోని ఎస్‌సి,ఎస్‌టి లబ్ధిదారులకు రూ.25 లక్షల రుణాలు మంజూరైనట్లు తెలిపారు. అనంతరం లబ్ధిదారులకు చెక్కులు పంపిణ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కె.నేతాజీ, ఎపిఎం మోహన్‌రావు, తహశీల్దారు నాగరాజు, వెలుగు సిసిలు సుబ్బారావు, ఇస్సాకు టిడిపి మండల అధ్యక్షుడు తిరుమల శెట్టి శ్రీహరి, నాయకులు కొసరాజు సురేంద్ర బాబు, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి షేక్ ఖాసిం, కూటమి నేతలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించటంపై దృష్టి

- రసాయనాల వినియోగాన్ని తగ్గించాలి
- అధికారులకు కలెక్టర్ తమీమ్అన్సారియా ఆదేశం


మాట్లాడుతున్న కలెక్టర్ తమీమ్అన్సారియా

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ప్రకృతి సేద్యాన్ని ప్రోత్సహించేలా మరింత దృష్టి పెట్టాలని కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా తెలిపారు. ఈ దిశగా రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. వచ్చే ఖరీఫ్ వ్యవసాయ సీజన్‌కు కార్యాచరణ ప్రణాళిక పై గురువారం ప్రకాశం భవనంలోని గ్రీవెన్స్ హాలులో వ్యవసాయం, ఉద్యానవనం, ప్రకతి సేద్యం, డిఆర్‌డిఏ అధికారులతో ఆమె ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయంలో రసాయనాల వినియోగాన్ని తగ్గించి ప్రకతి సేద్యాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. మారిన జీవన శైలితో ఆరోగ్యం దెబ్బ తింటుందని, ఈ పరిస్థితిలో మార్పు తీసుకురావడానికి ఆహారమే ఔషధంగా పనిచేయాల్సి ఉంటుందన్నారు. ప్రకతి సేద్యం ద్వారా వచ్చిన ఉత్పత్తులే ఇందుకు ముఖ్య ప్రత్యామ్నాయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఆవిష్కరించిన స్వర్ణాంధ్ర విజన్ – 2047 డాక్యుమెంట్‌లో కూడా సౌభాగ్యం, ఆరోగ్యం, సంతోషకరమైన రాష్ట్రం ఆవిష్కరణ లక్ష్యంగా పేర్కొన్నట్లు తెలిపారు. తీసుకుంటున్న ఆహారంపై దష్టి సారిస్తే ఆరోగ్యాన్ని మనం కాపాడుకోగలుగుతామని కలెక్టర్ తెలిపారు. ఆర్గానిక్ సేద్యాన్ని ప్రోత్సహించడంతో పాటు ఈ ఉత్పత్తులకు అవసరమైన మార్కెటింగ్ కూడా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రకతి సేద్యంపై అవగాహన కల్పించేలా రూపొందించిన పోస్టర్లను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రకతి సేద్యం జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ సుభాషిణి, జిల్లా వ్యవసాయ అధికారి డాక్టర్ ఎస్. శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి వై. గోపీచంద్, డిఆర్‌డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ నారాయణ పాల్గొన్నారు.

డ్రోన్ల వినియోగం పెంచాలి..: ఎస్పీ

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

డ్రోన్ల వాడకం మరింతగా పెంచాలని, మహిళా సంరక్షణ మీద ఎక్కువ దష్టి సారించాలని, రోడ్డు ప్రమాదాలను తగ్గించే విధంగా ముందడుగు వేయాలని రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా తెలిపారు. గురువారం జరిపిన వీడియో కాన్ఫరెన్స్ లో అన్ని జిల్లాల ఎస్పీ ఆపై స్థాయి అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి పాల్గొని అనేక విషయాల మీద చర్చ జరిపారు. అనంతరం జిల్లా ఎస్పీ జిల్లాలోని అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో శాంతి భద్రతలు అమలుపరచడంలో నూతన ఆవిష్కరణ గురించి త్వరలో జరగనున్న శివరాత్రి ఉత్సవం గురించి, మహిళలకి ఏ విధంగా భద్రత పెంచాలి అనే విషయాల గురించి వివరించారు.

రెచ్చగొట్టే పోస్టులు పెడితే చర్యలు

- సోషల్ మీడియా టీమ్‌తో ప్రత్యేక నిఘా- ఎస్‌పి ఏఆర్ దామోదర్ హెచ్చరిక

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్ స్టాగ్రామ్, టెలిగ్రామ్, యూట్యూబ్, ఎక్స్ (ట్విట్టర్), ఇతర సోషల్ మీడియాలో ఇతరులను కించపరిచేలా అసభ్యకరమైన, అవమానకర రీతిలో విద్వేషాలు రెచ్చగొట్టేలా పోస్టులు పెడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి ఏఆర్ దామోదర్ హెచ్చరించారు. సామాజిక మాధ్యమాల్లో సమాజంలోని వ్యక్తులు, సంస్థలపై హేయమైన, జుగుప్సాకరమైన పదజాలంతో ఫొటోలు/వీడియోలు మార్ఫింగ్, ట్రోలింగ్ చేసినా, వ్యక్తిగత దూషణలు, బెదిరింపులు, అసభ్య పదజాలంతో సంబోధించి కించపరచటం(బాడీ షేమింగ్), కించపరిచే వ్యాఖ్యలు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇతరుల మనోభావాలు, మానాభిమానులు దెబ్బతినేలా కుల/మత/రాజకీయ వర్గాల మధ్య విద్వేషాలు రగిల్చేలా, మతపరమైన, సున్నిత అంశాల్లో వదంతులు/అవాస్తవాలు ప్రచారం చేస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించేలా పోస్టులు పెట్టరాదన్నారు. సోషల్ మీడియాలో అసభ్యకరమైన, హేయమైన, విద్వేషకర పోస్టులు చేసే వారిపై, తప్పు దారి పట్టించే ఫేక్ న్యూస్ పెట్టినా షేర్ చేసే వారిపై, అసభ్య పోస్టులు పెట్టడానికి ప్రోత్సహించటం, సహకరించటం వంటివి చట్టరీత్యా నేరమన్నారు. సోషల్ మీడియాలో తప్పుడు, రెచ్చగొట్టే పోస్టులు పెట్టే వారిని పోలీసులు సైబర్ సెల్ లోని సోషల్ మీడియా బృందం ద్వారా నిరంతరం గమనిస్తూ ఉంటారన్నారు. సోషల్ మీడియాలో పోస్టులు చేసేటప్పుడు జాగ్రత్తగా అప్రమత్తతో వ్యవహరించాలన్నారు. అవాస్తవ ప్రచారాలను ప్రజలు ఎవరూ నమ్మవద్దని జిల్లా ఎస్‌పి సూచించారు.

జనాభా ప్రాతిపదికగా నిధులు కేటాయించాలి

- ఐఎల్‌పి రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం
- కలెక్టరేట్ వద్ద ఐఎల్‌పి ధర్నా

ప్రజాశక్తి - ఒంగోలు కలెక్టరేట్

రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్‌సి, ఎస్‌టి జనాభా ప్రాతిపదికగా నిధులు కేటాయించాలని ఇండిపెండెంట్ లేబర్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు దాసరి సుందరం డిమాండ్ చేశారు. రాష్ట్ర బడ్జెట్‌లో ఎస్‌సి, ఎస్‌టి జనాభా దామాషా ప్రకారం నిధులు కేటాయించాలని కోరుతూ ఐఎల్‌పి ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా దాసరి సుందరం మాట్లాడుతూ ఈనెల 24న రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ సమావేశాలు నిర్వహిస్తుందని, గతంలో ఎస్‌సి, ఎస్‌టి కార్పోరేషన్ ద్వారా ప్రాతిపదికపై చేశారన్నారు. నిధులు విడుదల కాలేదని, ఈ జాప్యంతో నిధులను దారి మళ్ళించారన్నారు. ఎస్‌సి, ఎస్‌టిలకు కేటాయించిన నిధులు వారి అభివృద్ధికి ఖర్చు చేయాలని కోరారు. 2013 సబ్ ప్లాన్ చట్టప్రకారం భూమి లేని వారికి అందే విధంగా చూడాలని ఎస్‌సి, ఎస్‌టి పేదలకు భూమి కొనుగోలు చేసి అర్హులకు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటి చట్టాన్ని పకడ్బందీగా నిర్వహించాలని, కొన్ని కేసులను నీరు గార్చే ప్రయత్నం చేస్తున్నారని, కౌంటర్ కేసులు పెట్టడాన్ని ఖండిస్తున్నామన్నారు. జిల్లాలోని కొన్ని మండలాలలో తప్పుడు కేసులు పెట్టిన వారిని వెంటనే అరెస్టు చేయాలని కోరారు. అనంతరం కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో ఐఎల్‌పి జిల్లా అధ్యక్షులు కట్టా వరప్రసాద్ డి.సంగీతరావు, వెంకటేశ్వర్లు, కెఎన్‌పిఎస్ జిల్లా నాయకులు ఎం.జార్జ్, మన్నం రమేష్, విశ్రాంత డిప్యూటీ కలెక్టర్ దాసరి పేరయ్య, దాసరి అంకయ్య పాల్గొన్నారు.

సజావుగా పదోతరగతి పరీక్షలు

అధికారులకు డిఆర్‌ఒ బి.చినఓబులేసు ఆదేశం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

జిల్లాలో మార్చి 17 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పబ్లిక్ పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు సంబందిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని డిఆర్‌ఒ బి.చిన ఓబులేసు అధికారులను ఆదేశించారు. స్థానిక డిఆర్‌ఒ ఛాంబర్‌లో గురువారం ఆయన అధ్యక్షతన సంబంధిత శాఖల ఉన్నతాధికారులతో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా డిఇఒ ఏ.కిరణ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 29,602 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయబోతున్నట్లు తెలిపారు. వీరి కోసం 183 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ పరీక్షలు ఉదయం 9.30 నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు జరుగుతాయన్నారు. పరీక్షల నిర్వహణను పర్యవేక్షించేందుకు 9 ఫ్లయింగ్ స్క్వాడ్స్ ను ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో మార్చి 17 నుంచి నిర్వహించే పదో తరగతి పరీక్షలకు 1,564 మంది. మార్చి 3 నుంచి నిర్వహించే ఇంటర్ పరీక్షలకు 4,175 మంది విద్యార్థులు హాజరవుతారని తెలిపారు. సమావేశంలో ఏఆర్ ఎఎస్‌పి అశోక్ బాబు, డిటిసి ఆర్.సుశీల, డిపిఒ జి. వెంకట నాయుడు, ఎస్‌టిఒ అక్కేశ్వరరావు, వైద్య, ఆర్టీసి, మున్సిపల్, విద్యుత్, పోస్టల్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఇంటర్ పరీక్షల నిర్వహణకు

ఇబ్బందులు రాకుండా చర్యలు

రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

ఇంటర్మీడియట్ పరీక్షలను సజావుగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయానంద్ జిల్లా కలెక్టర్లను, ఎస్పీలను ఆదేశించారు. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అవసరమైన అన్ని రకాల చర్యలు తీసుకోవాలన్నారు. గురువారం అమరావతి సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ, పి 4 సర్వే, ఎం.ఎస్.ఎం.ఇ సర్వే, వాట్సాప్ గవర్నెన్స్ తదితర కార్యక్రమాలపై జిల్లా కలెక్టర్లు, జిల్లా ఎస్.పిలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రాష్ట్రంలో మార్చి 1వ తేదీ నుండి మార్చి 15వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని చెప్పారు. రాష్ట్రంలో మార్చి 18 తేదీ ఉగాది నాటికి పి4 కార్యక్రమాన్ని ప్రారంభించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోబోతుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రభుత్వ పథకాలను ఐవిఆర్ఎస్, క్యూఆర్ కోడ్ ల ద్వారా ప్రజల నుండి ఫీడ్ బ్యాక్ తీసుకోవడానికి చర్యలు తీసుకోవాలని చెప్పారు. అన్నా క్యాంటీన్‌ల నిర్వహణ, అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలు, దీపం గ్యాస్ పథకం, ప్రభుత్వ వైద్యశాలల్లో అమలు జరుగుతున్న ఆరోగ్య కార్యక్రమాల గురించి ఐవిఆర్ఎస్ ద్వారా ఫీడ్ బ్యాక్ తీసుకోవాలని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన వాట్సాప్ గవర్నమెంట్ ద్వారా అన్ని ప్రభుత్వ సేవలను ప్రజలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులు సూచించారు. రాష్ట్రంలో సూక్ష్మ చిన్న మధ్యతరగతి పరిశ్రమల సర్వేను మార్చి 25 నాటికి పూర్తి చేయాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్, ఇంటర్మీడియట్ బోర్డ్ అధికారి పి ఎర్రయ్య, జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

తాగునీటి చెరువులన్నింటినీ

యుద్ధ ప్రాతిపదికన నింపాలి..

- సాగునీటికీ వారబందీ విధానం అమలుచేయాలి..
- కలెక్టర్ వెంకటమురళి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా


మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటమురళి

తాగునీటి చెరువులన్నింటినీ యుద్ధ ప్రాతిపదికన నింపాలని, సాగునీటికి వారాబందీ విధానం అమలు చేయాలని కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. వివిధ శాఖల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివద్ధి కార్యక్రమాలపై సంబంధిత 11 శాఖల అధికారులతో గురువారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సుదీర్ఘంగా సమీక్ష నిర్వహించారు. శ్రీశైలం డ్యాంలో నీటి నిల్వలు తగ్గుముఖం పట్టడంతో బాపట్ల జిల్లాకు నీటి విడుదల మార్చి 15వ తేదీ నాటికి నిలిచిపోతుందని కలెక్టర్ చెప్పారు. మరో విడతగా ఏప్రిల్ మాసంలో నీరు వస్తుందన్నారు. కష్ణా పశ్చిమ డెల్టా క్రిందనున్న 78 చెరువులు, ఎన్ఎస్‌పి పరిధిలోని ఆర్డబ్ల్యుఎస్ చెరువులన్నిటిని నీటితో నింపాలన్నారు. రానున్న వేసవిలో నీటి ఎద్దడి ఏర్పడకుండా ముందస్తు ప్రణాళికతో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సాగునీటికి పూర్తిస్థాయిలో నీరు విడుదలయ్యే పరిస్థితి లేనందున ఈనెల 28వ తేదీ నుంచి వారబంది విధానం అమలు చేయాలన్నారు. తక్షణమే రైతులందరికీ ఈ సమాచారాన్ని చేరవేయాలన్నారు. ముఖ్యంగా అద్దంకి నియోజకవర్గంలోని రైతులందరికీ అవగాహన కల్పించేలా ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. పశ్చిమ డెల్టా కింద 132 టీఎంసీలు విడుదల లక్ష్యం కాగా ఇప్పటికే 158 టీఎంసీలు విడుదల అయ్యాయన్నారు. మరో 28 టీఎంసీల నీరు జిల్లా అవసరాలకు కావాలని ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉండే జలవనులను రైతులు వధా చేయకుండా సద్వినియోగం చేసుకు నేలా అవగాహన కల్పించాలని వివరించారు. జిల్లాలో 332 లస్కర్ పోస్టులు ఉండగా, ప్రస్తుతం 59 మంది పనిచేస్తున్నారని, తాజాగా ఎన్నెస్పి కింద 40లస్కర్లను ఏర్పాటు చేశామన్నారు. కె డబ్ల్యు డి కింద మరి కొంతమందిని నియమించామన్నారు.

కాల్వల మరమ్మతుకు నిధులు మంజూరు

సాగునీటి కాల్వల మరమ్మతుకు తాజాగా ఎస్ డి ఎం ఎఫ్ కింద 119 పనులకు రూ.10.68 కోట్ల నిధులు మంజూరు అయ్యాయని జిల్లా కలెక్టర్ చెప్పారు. మరో 12 పనుల కొరకు రూ.3.29 కోట్ల నిధులు మంజూరు అయ్యాయన్నారు. తక్షణమే పనులు చేపట్టడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎత్తిపోతల పథకాల మరమ్మతులకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి నివేదిక పంపాలన్నారు. సాగునీటి కాల్వల మరమ్మతు పనులు వేసవి కాలం ముగిసేలోపు పూర్తయ్యేలా ప్రణాళికబద్ధంగా అధికారులు పనిచేయాలన్నారు.

ఎరువుల కృత్రిమ కొరత వద్దు..

ఎరువుల కత్రిమ కొరత సష్టించి అదనపు ధరలతో అక్రమ విక్రయాలు చేస్తే అధికారులు తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశించారు. బయట మార్కెట్లో వ్యాపారులు కత్రిమ కొరత సష్టిస్తున్నారనే ఫిర్యాదులపై తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని ఆదేశించారు. అప్పటికప్పుడు అన్ని మండల తహసిల్దార్లతో వీక్షణ సమావేశం నిర్వహించారు. 40 కేజీల యూరియా బస్తా ధర రూ.256.50 లను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ఆ ధరకు మించి విక్రయాలు చేస్తే సదరు వ్యాపారులపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. అన్ని మండలాలలో యుద్ధ ప్రాతిపదికన తనిఖీలు చేయాలని ఆదేశించారు. పల్లె పండుగ పనులు జాప్యం చేయరాదన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణాలలో లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు.

జలజీవన్ మిషన్ పనులు పూర్తి చేయాలి

అమృత ధార పనులు వేగంగా చేయడానికి అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ చెప్పారు. జలజీవన్ మిషన్ పనులు సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. 2.16 లక్షల గహాలకు ట్యాప్ కనెక్షన్లు ఇవ్వాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న 22,220 గహాలకు వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించాలన్నారు. సామాజిక మరుగుదొడ్లు 406 లక్ష్యం కాగా, 211 పూర్తి అయ్యాయన్నారు. మిగిలినవి త్వరలో పూర్తి చేయాలన్నారు. సమావేశంలో సిపిఓ శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.